www.suryaa.com
సూర్య చిత్ర
నేటి దినపత్రిక
www.suryaa.com
శుక్రవారం 12 జులై 2024





# రంగుల చిత్రం నుంచి రాజకీయ చట్రంలోకి...





# రంగుల చిత్రం నుంచి రాజకీయ చట్రంలోకి

## చిత్రసీమకు అండగా నిలుస్తున్న రాజకీయ తారలు

రంగుల తెరపై అభిమానులను సంపాదించుకున్న సినీ తారలు రాజకీయాల్లోనూ వెలుగు వెలిగారు. అయితే.. కొంతమంది మాత్రం ఏదో ఓ పార్టీలో చేరకుండా.. సొంతంగానే రాజకీయ పార్టీని స్థాపించారు. వీరిలో కొంతమంది సక్సెస్? అయ్యారు. సినీ తారలు స్థాపించిన పార్టీలే ప్రభుత్వంలోఉండి.. పాలనను నడిపాయి. కొంతమంది సినీ పెద్దలు పార్టీ పెట్టినా.. కొన్ని రోజులకే జెండా ఎత్తేశారు. ఇటీవల ఏపీలో సినీ స్టార్స్? స్థాపించిన పార్టీలే ఇప్పుడు అధికారంలో ఉన్నాయి. ఇలాంటి సమయంలో గతంలో రజినీకాంత్ గత పాతికేళ్లుగా ఎంట్రీ ఇస్తున్నట్టు వార్తలు వచ్చినా.. వాయిదా పడ్డాయి. ఎట్టకేలకు తలైవా రాజకీయ పార్టీ స్థాపిస్తున్నట్టు ప్రకటించి.. డిసెంబర్ 31న రాత్రి కొత్త పార్టీ పేరును అనౌన్స్ చేశారు. 70 ఏళ్ల వయసులో రజినీకాంత్ పొలిటికల్ ఎంట్రీ ఇవ్వనున్నాడు. రాజకీయాలకు, సినిమాకి కొన్నేళ్లుగా సహజీవనం ఉన్న మాట వాస్తవమే! దక్షిణాది తారలు ఈ రాజకీయాలను అందిపుచ్చుకున్నారు. వారిలో చాలామంది రాజకీయ రంగానికి సజావుగా మారారు. దక్షిణాది రాష్ట్రాలు నటీనటుల తమ నటనా వంశాన్ని స్థిరపర్చుకోవడమే కాకుండా.. కేవలం స్క్రీన్ మీదే కాకుండా రాజకీయ చరిత్రలోనూ పేర్లను లిఖించుకున్నారు.

### చరిత్ర తిరగరాసిన అన్న

సినిమాల్లో కొన్ని దశాబ్ధాల పాటు చక్రం తిప్పిన నందమూరి తారక రామారావు.. 57 ఏళ్ల వయసులో రాజకీయ అరంగేట్రం చేసారు. 1982లో తెలుగుదేశం పార్టీ స్థాపించి తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చి చరిత్ర తిరగరాసారు. తెలుగు రాజకీయ అభిమానుల్లో కూడా అన్నగారు అంటూ పిలిపించుకుని.. స్థాపించిన పార్టీ ఇప్పుడు.. అప్పుడు తెలుగు రాష్ట్రాల్లో అధికారంలో ఉంది. భారతీయ సినిమాపై అతని గణనీయమైన ప్రభావాన్ని గుర్తించి, భారత ప్రభుత్వం 1968లో ప్రతిష్టాత్మక పద్మశ్రీతో సత్కరించింది, వినోదం మరియు రాజకీయ జగ్గర్‌నాట్‌గా అతని స్థాయిని పటిష్టం చేసింది.

### ఎంజీఆర్?

ఎమ్.జి. రామచంద్రన్.. తెలుగు ప్రేక్షకులకు కూడా బాగానే పరిచయం ఉన్న పేరు ఇది. ఇక్కడ మనకు ఎన్టీఆర్ ఎలా అయితే అన్నగారో.. అక్కడ తమిళనాట ఎమ్జీఆర్ కూడా అంతే. 1972 అక్టోబర్ 17న అన్నాడిఎంకే పార్టీ



స్థాపించారు. ఆ తర్వాత ఎన్నికల్లో పోటీ చేసి ముఖ్యమంత్రిగా సేవలు అందించారు. లెజెండరీ ఫిగర్, ఫ్లెయిర్‌తో టోపీలతో ఆకట్టుకున్న రాజకీయ నాయకుడు ఎంజీఆర్?. 1977 నుంచి 1980లో నాలుగు నెలలు మినహా.. 1987లో మరణించే వరకు ముఖ్యమంత్రిగా కొనసాగారు. తమిళనాడు ప్రజలలో ఆయనకున్న ప్రజాదరణ అలాంటిది. ఎంతగా అంటే అతను "మక్కల్ తిలగం" అనే మనోహరమైన బిరుదును సంపాదించాడు, అంటే ప్రజల రాజు.

ఎమ్జీఆర్ సమకాలీకులుడు శివాజీ గణేషన్ కూడా డీఎంకే, కాంగ్రెస్ పార్టీలో కొనసాగారు. కాంగ్రెస్ నుంచి రాజ్యసభ సభ్యుడిగా సేవలు అందించారు. ఆ తర్వాత 1988లో తమిళగ మున్నేట్ర మున్నయ్ అనే పార్టీని స్థాపించారు. ఆ తర్వాత ఆ పార్టీతో శివాజీ గణేషణ్ ఎలాంటి ప్రభావాన్ని చూపించలేకపోయారు.

బాలీవుడ్ స్టార్ దేవానంద్ ఒకరు. 1980లో ఆయన నేషనల్ పార్టీ ఆఫ్ ఇండియా అనే పార్టీని స్థాపించారు. ఈ విషయం చాలామందికి తెలియదు. ఎంతో ఆర్భాటంగా ప్రారంభమైన ఈ పార్టీ 1980 జనరల్ ఎలక్షన్స్ తర్వాత కనుమరుగైంది.

పార్టీ స్థాపించిన వ్యక్తుల్లో హీరోలే కాదు.. హీరోయిన్ విజయశాంతి కూడా ఉంది. బీజేపీ పార్టీతో రాజకీయ అరంగేట్రం చేసిన విజయశాంతి.. 2009లో తల్లి తెలంగాణ పార్టీ స్థాపించారు. ఆ తర్వాత విజయశాంతి తల్లి తెలంగాణ పార్టీని టీఆర్ఎస్ పార్టీలో విలీనం చేసారు. ఆ తర్వాత టీఆర్ఎస్ తరుపున మెదక్ లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఇపుడు కాంగ్రెస్ పార్టీ సభ్యురాలిగా కొనసాగుతున్నారు.

### చిరంజీవి ప్రజారాజ్యం

మెగాస్టార్‌గా చక్రం తిప్పుతున్న సమయంలోనే 2018లో ప్రజారాజ్యం పార్టీ స్థాపించారు చిరంజీవి. కానీ అలవాటు లేని రాజకీయ రంగంలో సక్సెస్ కాలేకపోయాడు చిరంజీవి. తర్వాత కాంగ్రెస్‌లో పార్టీని విలీనం చేసి కొన్నాళ్లు మన్మోహన్ సింగ్ క్యాబినేట్‌లో మంత్రిగా పనిచేసారు. ఇప్పుడు సినిమాలతో బిజీ అయిపోయారు మెగాస్టార్.



### జనసేన

పవన్ కళ్యాణ్ గురించి కొత్తగా ఏం చెప్పాలి. ఈయన తన సినిమా కెరీర్ కాదనుకుని 2014లో జనసేన పార్టీ స్థాపించారు. 2014 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ,టీడీపీ కూటమి మద్దతు తెలిపి ఎన్నికల్లో పోటీ చేయలేదు. 2019 ఎన్నికల్లో బీఎస్పీ, వామపక్షాలతో కలిసి ఏపీలో పోటీకి దిగాడు. ఈ ఎన్నికల్లో జనసేన ఎలాంటి ప్రభావం చూపించలేకపోయింది. కేవలం ఒకే ఒక్క సీటుకే పరిమితం అయింది. పవన్ కళ్యాణ్ పోటీ చేసిన రెండు చోట్ల ఓడిపోయారు. కానీ, మొన్నటి ఎన్నికల్లో ఏపీలో కూటమితో ఒక్కటైనా పార్టీల్లో పవన్? కీ రోల్? పోషించారు. పొత్తులో భాగంగా పోటీ చేసిన అన్ని స్థానాల్లో గెలిచారు. ప్రస్తుతం ఏపీ డిప్యూటీ సీఎంగా ఉన్నారు.



### ఇంకా ఉన్నారు

విజయ్ కాంత్ కూడా అప్పట్లో తనకంటూ సొంత పార్టీ పెట్టుకున్నాడు. సినిమాల్లో సంచలన విజయాలు అందుకున్న ఈయన.. 2005లో దేశీయ ముర్పేక్కు ద్రవిడ కజగం (%ణవీణఖ%)పార్టీని స్థాపించారు. రాజకీయాల్లోనూ కీలక పాత్ర పోషించాడు. ఇప్పుడు ఆరోగ్యం సహకరించడం లేదు. ఈ ఎన్నికల్లో ఈయన పార్టీ బీజేపీ, అన్నాడీఎంకే పార్టీ పొత్తులో భాగంగా 4 ఎంపీ సీట్లలో పోటీ చేసి ఒక సీటు కూడా గెలవలేకపోయింది.

ఆ తర్వాత శరత్ కుమార్ కూడా రాజకీయాల్లో తన అదృష్టాన్ని పరీక్షించుకొని ఓడిపోయారు. 2007లో ఆల్ ఇండియా సమతువ మక్కల్ కచ్చి అనే పార్టీ స్థాపించారు. ఒకప్పటి తమిళం గ్లామర్ హీరో కార్తీక్ కూడా 2006లో రాజకీయాల్లో ప్రవేశించి తన లక్ పరీక్షించుకున్నారు. ఐనా ఒరిగిందేమి లేదు. 2009లో అహిలా ఇండియా నాడలుమ్ మక్కల్ కచ్చి అనే పార్టీ స్థాతపించారు. ఈయన పార్టీ తమిళనాడులో పెద్దగా ప్రభావం చూపించలేదు. ఆ తర్వాత 2018లొ మనిత ఉరైమైగల్ కాక్కుమ్ కచ్చి అనే రాజకీయ పార్టీ స్థాపించారు. ఎక్కడా పెద్దగా ప్రభావం చూపించలేదు.

కమల్ హాసన్ కూడా సినిమాలతో పాటు రాజకీయాల్లోనూ బిజీగా మారిపోయారు. 2018 ఫిబ్రవరి 21న ఈయన 'మక్కల్ నీది మయ్యమ్' స్థాపించారు. ఆ పార్టీ తరుపున తమిళనాడులోని 39 లోక్‌సభ సీట్లకు పోటీ చేసారు. ఆ ఎన్నికల్లో కమల్ పార్టీ ఎలాంటి ప్రభావం చూపించలేకపోయింది. కానీ వచ్చే యేడాది తన పుట్టినరోజును సీఎంగా చేసుకుంటానని మొన్న బర్త్ డే రోజున ప్రకటించారు కమల్ హాసన్.

విశాల్ కూడా ఫ్యాన్ క్లబ్ 'మక్కల్ నాలా ఇయక్కమ్' ను రాజకీయ పార్టీగా మార్చారు. కానీ పోటీ మాత్రం చేయలేదు.

కన్నడ నటుడు ఉపేంద్ర కూడా 2018లో 'ప్రజాకీయ' పార్టీని స్థాపించాడు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఈ పార్టీ తరుపున పోటీ చేసినా ఎక్కడ పెద్దగా ప్రబావం చూపించలేదు.

హీరో విజయ్ తండ్రి ఎస్.ఏ.చంద్రశేఖర్ .. తన 3వ పేజీ తరువాయి...

2వ పేజీ తరువాయి...

కొడుకు విజయ్ పేరిట.. 'ఆల్ ఇండియా తలపతి విజయ్ మక్కల్ ఇయ్యక్కమ్' అనే పార్టీ కోసం కేంద్ర ఎన్నికల సంఘానికి దరఖాస్తు చేసుకున్నారు. తన తండ్రి ఎస్.ఏ.చంద్రశేఖర్ తన పేరిట పొలిటికల్ పార్టీ కోసం కేంద్ర ఎన్నికల సంఘానికి దరఖాస్తు చేసిన విషయాన్నిహీరో విజయ్.. ఈ సందర్భంగా ప్రస్తావిస్తూ.. తన తండ్రి తన పేరిట పెట్టబోతున్న పార్టీకి తనకు ఎలాంటి సంబంధం లేదంటూ వ్యాఖ్యానించారు. ఐనా.. విజయ్ పొలిటిక్ ఎంట్రీకి ఇవ్వబోతున్నట్టు చెప్పకనే చెప్పాడు. ఫిబ్రవరి 2న, దళపతి విజయ్ తన రాజకీయ పార్టీ తమిళగ వెట్రి కళగంను ప్రకటించారు.

## జయలలిత

1961 నుండి 1980 వరకు చలనచిత్రాలతో తన సినీ ప్రపంచంపై చెరగని ముద్ర వేసిన జయలలిత.. సినీ ప్రస్థానం ఉండగానే.. సజావుగా రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఆమె గురువు ఎంజీఆర్?. దీంతో జయలలిత ఏఐఏడీఎంకే (ఆల్ ఇండియా అన్నా ద్రవిడ)లో చేరారు. 1982లో. 1991లో ఆమె తమిళనాడుకు అత్యంత పిన్న వయస్కుడైన ముఖ్యమంత్రి అయినప్పుడు జయలలిత కీ రోల్?గా ఉన్నారు. సుదీర్ఘంగా ఆమె రాజకీయ ప్రయాణం కొనసాగింది, జయలలిత 14 సంవత్సరాలకు పైగా ముఖ్యమంత్రిగా పని చేశారు, 1991 మరియు 2016 మధ్య ప్రభావవంతమైన సీఎంల జాబితాలో తొలి వరసలో నిలిచారు.



జనసేనకు తమ మద్దతు ఉంటుందని మెగా ఫ్యామిలీ కథానాయకులు సమయం, సందర్భం వచ్చినప్పుడు చెప్పకుంటూ వచ్చారు. మరోవైపు స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీలో ఆయన తనయుడు బాలకృష్ణ క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. సీనియర్ ఎన్టీఆర్ కుమార్తె దగ్గుబాటి పురందేశ్వరి బీజేపీలో ఉన్నప్పటికీ... మిగతా కుటుంబ సభ్యులు టీడీపీ వెంట ఉన్నారు. మద్దతు పలికారు. వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి బంధువు అయినప్పటికీ... నందమూరి తారకరత్న మరణం తర్వాత ఆయన సతీమణి అలేఖ్యా రెడ్డి కూడా టీడీపీ వెంట నిలబడ్డారు. చంద్రబాబు అరెస్ట్ మీద కుటుంబ సభ్యులు జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్ రామ్ స్పందించకపోవడంపై విమర్శలు వస్తున్నాయి. అయితే... కె. రాఘవేంద్ర రావు, మురళీ మోహన్, అశ్వినీదత్ మొదలగు ప్రముఖులు ముందు నుంచి టీడీపీ మద్దతుదారులుగా ఉన్నారు. ఇప్పుడూ మద్దతు ఇచ్చారు. అంతేకాదు.. సినిమాలు కూడా ఆయా పార్టీలకు అనుకూలంగా తెరకెక్కింది. ఏపీలో ఎన్నికల కోసం వైసీపీకి అనుకూలంగా రామ్‌గోపాల్‌వర్మ 'వ్యూహం' చిత్రాన్ని తెరకెక్కిం చారు. 'యాత్ర 2'ను మహి వి రాఘవ్ తీశారు. ఇలాంటి సమయంలో తెలుగు దేశం పార్టీకి మద్దతుగా సినిమాలు కూడా వచ్చాయి. చంద్రబాబు నాయుడి సోదరుడి కుమారుడు నారా రోహిత్ హీరోగా జర్నలిస్ట్ మూర్తి 'ప్రతినిధి 2' తెరకెక్కించారు. కొన్ని జనసేనకు మద్దతుగా రెండు మూడు సినిమాలు తెరకెక్కాయి. ఓ సినిమాలో వైసీపీ ప్రభుత్వం మీద సెటైర్లు పడ్డాయి. మరో సినిమాలో టీడీపీ ఇమేజ్ పెంచే ప్రయత్నం జరిగింది. బోయపాటి శ్రీను తీసిన 'స్కంద'లో వైసీపీ ప్రభుత్వం తీసుకు వచ్చిన 'భూమ్ భూమ్' బీరు మీద పడిన సెటైర్ గట్టిగా పేలింది. 'ఫారిన్ సరుకు ఎక్కడం లేదు. మన లోకల్ సరుకు కొడితే భూమి అంతా భూమ్ భూమ్ అంటూ గిర్రున తిరుగుతుంది' అనే డైలాగ్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. జగన్ మోహన్ రెడ్డికి రాజకీయ సలహాదారుగా వ్యవహరించిన ప్రశాంత్ కిశోర్ శైలి మీద కూడా బోయపాటి శ్రీను గట్టిగా సెటైర్ వేశారు. మంచినీళ్ల చెరువు లాంటి రాష్ట్రాన్ని బురద చేశారని, కులాల కుంపట్లు రగిల్చి చెడ్డవాడిని అందలం ఎక్కించినట్లు ఆ మాటలను బట్టి అర్థం అవుతోంది. అటు 'పెదకాపు 1' పతాక సన్నివేశాల్లో జనాలకు అండగా పోరాటం చేసే సామాన్యులకు తెలుగు దేశం పార్టీ స్థాపించిన సమయంలో టిక్కెట్లు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. వర్మ తరహాలో వెకిలిగా సినిమాలు తీయకుండా... ఒక పద్ధతి ప్రకారం సినిమాల్లో టీడీపీ ఇమేజ్ పెంచుతూ, వైసీపీపై విమర్శలు మొదలయ్యాయని విశ్లేషకులు అంచనా. మరిన్ని సినిమాల్లో వైసీపీపై విమర్శలు చేశారు. తెలుగు సినిమా ఇండస్ట్రీలో టీడీపీ, జనసేనకు సైలెంట్ సపోర్ట్ మొదలుపెట్టి.. ఎన్నికల నాటికి బహిరంగమయ్యారు.

## ఏపీకి టాలీవుడ్?

ఏపీకి టాలీవుడ్‌ను తరలిస్తారా? తెలుగు సినీ పరిశ్రమ అందుకు సిద్ధమ్మేనా? అంటే అవుననే సమాధానమే వస్తుంది. ఎందుకంటే ఇటీవల టాలీవుడ్? నిర్మాతలు అంతా వెళ్లి ఏపీ డిప్యూటీ సీఎం పవన్? తో భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. సినీ పరిశ్రమ ఎంతో ఇష్టపడే చంద్రబాబు సీఎం కాగా.. స్వయంగా పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం కావడంతో టాలీవుడ్‌కు ఏపీలో మంచిరోజులు వచ్చాయని భావిస్తున్నారు. అయితే కొత్తగా సినిమాటోగ్రఫి మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన జనసేన నేత, కందుల దుర్గేష్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చిత్ర పరిశ్రమలో చర్చనీయాంశమయ్యాయి. ఖుషీలో పవన్‌కు నా నడుము చూపించమనగానే.. భూమికా చావ్లా ఫీలింగ్ ఏమిటంటే? ఆంధ్రప్రదేశ్‌లో సినిమా షూటింగ్‌లకు అద్భుతమైన లోకేషన్లు ఉన్నాయని .. చిత్రీకరణలు పెరిగేలా చర్యలు తీసుకుంటామని దుర్గేష్ అన్నారు. రాష్ట్రంలో స్టూడియోల నిర్మాణం కోసం ముందుకు రావాలని నిర్మాతలకు , సినీ ప్రముఖులకు మంత్రి ఆహ్వానం పలికారు. ఈ నేపథ్యంలో తెలుగు చిత్ర పరిశ్రమ ఏపీకి తరలివెళ్తుందా , అసలు హైదరాబాద్ నుంచి టాలీవుడ్‌ను కదపగలరా అనే చర్చ సినీ జనాల్లో జరుగుతోంది. దీనికి గల సాధ్యాసాధ్యాలను ఒకసారి పరిశీలిస్తే. ఇక్కడ కొడితే ఇండియా షేక్ అయ్యేలా! 'డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అసలైన ఇండియన్ .. 3 ఏళ్ల క్రితమే నేను చెప్పిందే నిజమైంది' మద్రాస్ నుంచి తరలివచ్చిన తెలుగు చిత్ర పరిశ్రమ హైదరాబాద్‌లో స్థిరపడటానికి చాలా ఏళ్లే పట్టింది. దశాబ్దాల క్రితమే నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు అన్నపూర్ణ స్టూడియో కట్టి వింగిలిన వారికి మార్గదర్శకంగా నిలిచారు. ఆ వెంటనే రామానాయుడు , ఎన్టీఆర్, కృష్ణ వంటి దిగ్గజాలు స్టూడియోలు నిర్మించారు. నాటి ప్రభుత్వాలు కూడా సినీ పరిశ్రమకు, సినీ ప్రముఖులకు అనేక రాయితీలు ప్రకటించి ఇండస్ట్రీ భాగ్యనగరంలో నిలదొక్కుకునేందుకు కృషి చేశారు. తర్వాతి రోజుల్లో డబ్బింగ్ , రికార్డింగ్, రీ రికార్డింగ్, ఎడిటింగ్, గ్రాఫిక్స్, వీఎఫ్ఎక్స్ ఇలా వేల మందికి ఉపాధి కల్పించే పోస్ట్ ప్రొడక్షన్ విభాగాలు హైదరాబాద్‌లో నెలకొ న్నాయి. ఇక రామోజీ ఫిల్మ్ సిటీ రాకతో హైదరాబాద్‌కు చిత్ర నిర్మాణ రంగంలో తిరుగు లేకుండా పోయింది. తెలుగు



నేల ఒక్కటిగా ఉన్నప్పుడు ఎలాంటి ఇబ్బందులు రాలేదు.. కానీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత అన్ని ప్రభుత్వ విభాగాల పంపకం జరిగింది. ఈ నేపథ్యంలో చిత్ర పరిశ్రమ కూడా ఏపీకి తరలివెళ్లాలని ప్రతిపాదనలు వచ్చాయి. నిజానికి టాలీవుడ్‌కు 60 శాతానికి పైగా ఆదాయం కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల నుంచే వస్తోంది. విశాఖలో ఆల్రెడీ రామానాయుడు స్టూడియో ఉండగా తలకొన, తడ, హార్స్‌లీ హిల్స్, కోనసీమలలో అందమైన షూటింగ్ స్పాట్‌లు ఉన్నాయి. ఏపీకి చిత్ర పరిశ్రమను తరలించి .. అమరావతిలో సినీ ప్రముఖుల కోసం ప్రత్యేకంగా ఓ ప్రాంతాన్ని కేటాయించాలన్న ప్రతిపాదనలు సైతం వచ్చాయి. అయితే నాడు తెలంగాణ సీఎంగా ఉన్న కేసీ ఆర్.. టాలీవుడ్ హైదరాబాద్‌లోనే ఉంటుందని ఇందుకు అన్ని రకా లుగా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. చెప్పినట్లుగానే కేసీఆర్ ఏనాడూ సినీ పరిశ్రమను ఇబ్బంది పెట్టలేదు. స్పెషల్ షోలు, బెనిఫిట్ షోలు, టికెట్ రేట్ల పెంపు, షూటింగ్‌లకు అనుమతి , సినీ ప్రముఖులకు అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు ఇలా ఏది కోరితే అది క్షణాల్లో ఏర్పాటు చేశారు చంద్రశేఖర్ రావు. గడిచిన ఐదేళ్ల కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు చిత్ర పరిశ్రమ ఎన్నో ఇబ్బందులు పడింది. కరోనా కారణంగా పూర్తిగా ఇంటికే పరిమితమైన ప్రేక్షకులు అప్పుడప్పుడే థియేటర్లకు వస్తున్న దశలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కఠిన చర్యలతో మరిన్ని నష్టాలను ఎదుర్కొంది. సినీనటుడిని అయిన తన చేతుల్లోనే సినిమాటోగ్రఫి శాఖ ఉండాలని భావించిన పవన్ కళ్యాణ్ తన పార్టీకే ఈ శాఖను ఇప్పించుకున్నారు. పాలనలో తన మార్క్ ఉండాలని భావిస్తోన్న ఆయన తన చేతుల మీదుగానే ఏపీకి చిత్ర పరిశ్రమను తీసుకురావాలని పట్టుదలతో ఉన్నారని ఫిలింనగర్ టాక్. ఈ నెల 26న విజయవాడలో తెలుగు ఫిల్మ్ ఛాంబర్ కార్యవర్గ సమావేశం జరగనుంది. రాష్ట్రంలో చిత్ర పరిశ్రమ అభివృద్ధిపై ఈ భేటీలో చర్చించనున్నారు. అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లను వీరు కలవనున్నారు. అయితే హైదరాబాద్‌లో సినీ ప్రముఖుల వ్యాపారాలతో పాటు బోల్డెన్నీ అంశాలు ముడిపడి ఉన్నాయి. మరోవైపు చిత్ర పరిశ్రమను ఆంధ్రప్రదేశ్‌కు తరలిస్తామంటే తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఊరుకుంటుందా. ఇలా వారిని ఒప్పించి ఏపీకి టాలీవుడ్‌ను తరలించడం అంత తేలికకాదు. కాకపోతే.. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో సినిమా షూటింగ్‌లు మాత్రం పెరుగుతాయని విశ్లేషకులు అంటున్నారు.

## ఏపీలో పవన్?కు జై కొట్టిన టాలీవుడ్?

అయితే, తాజాగా జరిగిన ఎన్నికలను ప్రస్తావిస్తే.. ఆంధ్రప్రదేశ్? రాజకీయాల్లో కూటమిగా ఏర్పాటైన బీజేపీ. టీడీపీ, జనసేన కూటమికి టాలీవుడ్? జై కొట్టింది. ఎందుకంటే ప్రధాన కారణం జనసేన. చాపకింద నీరులా వాళ్లకు ప్రచారం చేయడం మొదలు పెట్టింది. దీంతో కూటమికి ఫిల్మ్ ఇండస్ట్రీ నుంచి మద్దతు లభిం చింది. ఎన్ని కలు సమీపించిన తరుణంలో చిత్రసీమ ప్రముఖులు కొందరు ఏదో ఒక పార్టీకి మద్దతు పలకడం సహజంగా జరు గుతుంది. మూకుమ్మడిగా చిత్ర పరిశ్రమ అంతా కలిసి ఒక్క పార్టీకి మద్దతు పలక దం ఎప్పుడూ జరగలేదు. అలా జరగదు కూడా! అయితే, ఏపీలో మాత్రం తెలుగు ఇండస్ట్రీ మొత్తం జనసేన పార్టీకి మద్దతు ఇచ్చింది. ఏపీలో నారా చంద్రబాబు అరెస్ట్ తర్వాత తెలుగు చిత్రసీమలో పరిణామాలు కూడా వేగంగా మారాయని చెప్పాలి. జనసేన పార్టీ అధినేత, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ రాజమండ్రి జైలుకు వెళ్లడం, అక్కడ రెండు పార్టీలు కలిసి ఉమ్మడిగా పోటీ చేస్తారని అనౌన్స్ చేయడం తెలిసిన విషయాలే. టీడీపీ, జనసేన పొత్తు ద్వారా ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా మెగా హీరోల మద్దతు ఈ కూటమికి లభించినట్లు అయ్యింది. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సతీమణి ఉపాసన బాబాయ్ కొండా విశ్వేశర్ రెడ్డి, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మామ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి రాజకీయాల్లో ఉన్నారు. అయితే... వాళ్లిద్దరూ ఉన్నది తెలంగాణాలో! వాళ్ల పార్టీలు కూడా వేర్వేరు... తెలుగు దేశం, జనసేన కాదు! ఒకవేళ ఆయా పార్టీల తరఫున అత్తారింట్లో సభ్యుల కోసం వారిద్దరూ ప్రచారం చేయాల్సి వస్తే... తెలంగాణలో చేస్తారు తప్ప ఏపీలో వేరొక పార్టీకి చేయరు.



సూర్య చిత్ర

శుక్రవారం 12 జులై 2024

# కల్కి ఉడికీ ఉడకని ఎలక్ట్రానిక్ కిచిడీ డిజిటల్ పిజ్జా



మట్టిలో తరాలుగా నిర్లక్ష్యానికి గురైన రాయికి పసుపు కుంకుమ పెట్టు, అది విగ్రహం అవుద్ది. కథని పురాణం చేయి జనాలు నమ్ముతారు. కథనానికి మహిమత్వాన్ని అద్దు, అది ఐతిహ్యం అవుద్ది. చరిత్ర రచనలు ఉన్న సకల ఆధారాలలలో పురాణం కూడా ఒక దినుసు. కానీ కల్పనకూ కథకూ మధ్య కట్టిన చెలియల కట్ట ఏపాటి బిగువునో జనాలు గ్రహించగలరు. ఇది పురాణాల పాడు కాలం. పారవశ్యాల పాపపు కాలం. ఇది వెండితెరకు మతం రంగేసుకుని రంకెలేస్తున్న కాలం. వర్తమానానికి కుల తొడుగులు తొడుగు. అది ఎన్నికల పెట్టెలు నింపి వేసుద్ది. వర్తమాన కాలానికి ప్రాంతీయత అద్దు. అది మరో రాజరిక సౌధాలకి పునాది అవుద్ది.

దేశ ముఖ చిత్రానికి జాతీయత అద్దు, అది విముక్తి గీతమై సాగి పోతది. అది మితిమీరితే జరిగిన మత యుద్ధాలు మారణ హెూమాలు. మన కళ్ళ ముందే కారిన రక్త నదుల తడి చిత్తడి చిత్తడిగా ఉంది. ఆశల తీరంలో గమ్యం చేరని ఆష్విడ్జ్ చావుల్లా. హిట్లర్ నెరవేరని ఆశల లాగా.

చరిత్రకి మతం రంగు కలుపు, అది హెూలీ అవుద్ది. మాంసానికి నెలపొడుపు కలుపు, అది రాచపుండులా రాయబడుద్ది. బోనాలకి లక్షల మేకలు తెగుతాయి, అక్కడ హింస కనబడదు. రోజు ఐదు లక్షలాది పశువుల్ని అక్రమంగా నరికే గాధీమాయీ లో దైవత్వాన్ని చూద్దాం. గడిచిన పదేళ్లలో దేశ రాజకీయాలు మతం చుట్టూ తిరుగుతున్నాయి కాబట్టి సినిమాకి మత తొడుగు తొడిగితే కలక్షన్ల వరదలో సేద తీరిపోవచ్చు అనే కళల బేహారులు ఉన్నారు. ట్రాయ్ యుద్ధ నేపథ్యంలో ఎన్నో సినిమాలు వచ్చాయి. జీసస్ బ్రతుకు ఆధారంగా ఎంతో సాహిత్యం, సినిమాలు వచ్చాయి, అంతెందుకు రామాయణ భారత కథల ఆధారంగా మన పూర్వ దర్శకులు మంచి సినిమాలు తీసారు. మార్కస్ బార్టే మాయాజాలంలో జనాలు ముగ్ధులు అయ్యారు. ఇది కలికాలం కాదు. కాదు. కల్కి కాలం.

పని లేక నిన్న కల్కి సినిమాకి పోయా. ఈ మాత్రం సినిమా చిన్న పోరగాళ్లు పోకేమాన్ టెట్రీస్, మారియో గేమ్స్ తో ఆడుకున్న తరం కదా నాగ్ అశ్విన్ పెద్దగా రంజింప చేయలేక పోయాడు.

ఈ మధ్య వచ్చిన మాట్రిక్సులూ బొట్రిక్షులూ కలిపి రంగరించి ఎనిమిది వందల కోట్ల రూపాయల బిల్లు మన మొకాన కొట్టాడు. కొట్టిన వాడు వూరికే ఉంటాడా, ఒక ఆశక్తిని కలిగిస్తాడు. ఒక అసంబద్ధాన్ని చూపిస్తాడు. కథ ఒక రీతిన అర్ధం అయ్యేలా తీయడు, అది అర్ధం చేసుకోడానికి ఇంకో ఆరు వందలు వదిలించుకున్నాక, చెవి తుప్పు వదిలిపోయాక, ఓహెూ అసలు కథ ఇదా అని మన వెర్రి వెనకబాటుతనాన్ని వీపున ఒకసారి చరుచుకుని సర్దుకుంటాం అన్నమాట. వేల యేళ్ల కింద ఉందో లేదో తెలియని ఊహల మహాభారతానికి ఆధునిక రూపం కల్కి .

అది ఉడికీ ఉడకని ఎలక్ట్రానిక్ కిచిడీ, డిజిటల్ పిజ్జా. అందులో కాస్త వైరస్ అనే సాస్ కలుపుకుని కళ్ళకు త్రీడీ అద్దాలేసుకుని . ఎలక్ట్రానిక్ సిగార్ పీలుస్తూ. యార్క్ షైర్ లాంబ్ పట్టీస్ స్టిక్కీ టాఫీ పుడ్డింగ్ తో కేవియర్, ఆయిస్టర్ ఎంత తిన్నా కడుపు నిండనట్టు ఉంటది అన్నమాట కల్కి సినిమా. జనాలను మంత్రాలతో, మాయలతో మనిషి మాంసం తినే రాక్షసులతో తెర నిండా హింసని. అసంబద్ధాన్ని నింపడంతో హాలీవుడ్ తో పోటీపడ్డ అశ్వనీ దత్తు కుటుంబాన్ని మెచ్చుకోలేకుండా ఉన్నాను, అదన్న మాట కల్కి అంటే.

# కల్కి #

– ఎస్.ఎస్.రాజు

## భార్యకి విడాకులు ఇచ్చి త్రిషని పెళ్లి చేసుకోబోతున్న స్టార్ హీరో..!

ఈ మధ్య కాలంలో సెలబ్రిటీల విడాకుల వార్తలు ఎక్కువగా వింటున్నాం. ఎంతో ఇష్టపడి పెళ్లి చేసుకున్న జంటలు చిన్న చిన్న కారణాలకే విడాకులు తీసుకుంటున్నారు. నాగ చైతన్య, సమంత జంట విడాకులు తీసుకున్న తర్వాత చాలా జంటలు విడాకుల బాట పట్టారు. ఇప్పుడు తమిళ స్టార్ హీరో విజయ్ కూడా తన భార్యకి విడాకులు ఇచ్చి త్రిషని పెళ్లి చేసుకోబోతున్నాడని నెట్టింట ఓ వార్త తెగ హల్‌చల్ చేస్తుంది. కొద్దికాలంగా డేటింగ్ చేస్తున్న వారిద్దరూ సహజీవనం చేస్తున్నారని, త్వరలో పెళ్లి కూడా చేసుకోబోతున్నారని సింగర్ సుచిత్ర చెప్పుకొచ్చింది. విజయ్ ఇటీవల తన 50వ పుట్టిన రోజు జరుపుకోగా, ఆ సమయంలో త్రిష కూడా మెరిసింది. ఇక పార్టీలో వారిద్దరు కలిసి దిగిన ఫొటో ఒకటి బయటకు వచ్చింది. ఆ సమయంలోనే వారిద్దరూ లిఫ్ట్‌లో దిగిన ఫోటో రచ్చలేపుతుంది. దీనిపై సుచిత్ర స్పందిస్తూ.. విజయ్ తన భార్య సంగీతకు విడాకులు ఇచ్చి.. త్రిషను పెళ్లి చేసుకోవాలని అనుకుంటున్నాడు. కొన్నేళ్లుగా విజయ్ తన భార్యకు దూరంగా ఉంటున్నారు అని స్పష్టం చేసింది. గతంలో ఎంజీఆర్, జయలలిత మాదిరగా.. విజయ్, త్రిష బంధం ఉండబోతుందని ఆమె చెప్పుకురావడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. సంగీతతో విజయ్‌కి ఉన్న విభేదాలు చిన్నవే కానీ త్రిష ఆయన జీవితంలోకి రావడం వల్ల పెద్దగా అయ్యాయంటూ సుచిత్ర స్టన్నింగ్ కామెంట్స్ చేసింది. వారిద్దరి మధ్య చీకటి బంధానికి ఈ ఫొటోతో అధికారికంగా గుర్తింపు లభించింది అంటూ సుచిత్ర ఆరోపణలు చేసింది.అయితే దీనిపై విజయ్ ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విజయ్ రాజకీయాలలోకి వచ్చాడు కాబట్టి అతని ప్రతిష్టని దెబ్బ తీసేందుకు ప్రయత్నిస్తున్నారని కొందరు మండిపడుతున్నారు. ఇక ఇదిలా ఉంటే 2026 ఎలక్షన్స్ లో విజయ్ తమిళనాట పోటీ చేయబోతున్నట్టు కూడా ప్రకటించాడు. అయితే రాజకియాల్లో ఉన్న విజయ్‌కి త్రిష సపోర్టివ్‌గా ఉంటుందని అంటున్నారు.



## స్టూడెంట్స్‌తో రొమాన్స్ అనసూయపై తెగ ట్రోలింగ్



అందాల ముద్దుగుమ్మ అనసూయ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. ఈ భామ పలు షోలతో మంచి పేరు తెచ్చుకోవడంతో పాటు సినిమాలలో తన అద్భుతమైన నటనతో నటిగా కూడా మంచి పేరు తెచ్చుకుంది. అయితే ఈ మధ్య సినిమా అవకాశాలు కాస్త సన్నగిల్లడంతో తిరిగి బుల్లితెరపై సందడి చేస్తుంది. ఎప్పటి మాదిరిగానే తన అందచందాలతో అదరగొడుతూ కుర్రాళ్ల గుండెల్లో రైళ్లు పరుగెత్తేలా చేస్తుంది. కిరాక్ బాయ్స్ ఖిలాడీ గర్ల్స్ అనే షో చేస్తున్న అనసూయ లాంచింగ్ ఎపిసోడ్ లో అనసూయ శేఖర్ మాస్టర్ తో కలసి జాకెట్ విప్పేసి తెగ రచ్చ చేసింది. అనసూయ తీరుపై నెటిజన్స్ మండిపడ్డారు. అయిన కూడా ఈ భామ వాటిని లైట్ తీసుకుంది. ఇక తాజా ఎపిసోడ్‌కి సంబంధించిన ప్రోమో విడుదల చేశారు. ఇందులో అనసూయ, శేఖర్ మాస్టర్ లెక్చరర్స్ అవతారం ఎత్తారు. మిగిలిన వాళ్లంతా స్టూడెంట్స్ మాదిరిగా నానా హంగామా చేశారు. అయితే అనసూయ లాంటి అందమైన లెక్చరర్ స్టూడెంట్ కళ్ల ముందు ఉండడంతో వారు చేసిన చిలిపి కామెంట్స్ అంతా ఇంతా కాదు. ఓ స్టూడెంట్ అయితే ఏకంగా రెడ్డు శారీతో పాటు మీరు కూడా అదిరిపోయారు అని అనడంతో అనసూయ సిగ్గు పడుతూ కనిపిస్తోంది. మరో స్టూడెంట్ అయితే బెండకాయ, దొండ కాయ.. అనసూయ మేడం నా గుండెకాయ అని ఆమెని ఆకాశానికి ఎత్తారు. ఇక శ్రీముఖి మధ్యలో జాకెట్ విషయం గురించి మరోసారి ప్రస్తావన తీసుకొచ్చి చీప్ పబ్లిసిటీ చేస్తుందంటూ కొందరు నెటిజన్స్ ఫైర్ అవుతున్నారు. ఇక ప్రోమోలో అర్జున్ అంబటి, ప్రియాంక, విష్ణుప్రియ, రీతూ చౌదరితో పాటు మరి కొంతమంది బుల్లితెర ఆర్టిస్టులు నానా హంగామా చేశారు.

# ఈ వారం ఓటీటీ, థియేటర్ రిలీజ్‌లు

## ఆహా మంచి వార్త... పుష్ప స్టార్ ఓటీటీ అప్‌డేట్

అల్లు అర్జున్, సుకుమార్ కాంబోలో వచ్చిన పుష్ప సినిమాలో పోలీస్ ఆఫీసర్ గా నెగిటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించిన మలయాళ స్టార్ నటుడు ఫహద్ ఫాసిల్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో మలయాళ బాక్సాఫీస్ తో పాటు ఇతర భాషల ప్రేక్షకులను సైతం అలరిస్తున్నాడు. తాజాగా ధూమం సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఫహద్ ఫాసిల్ గత చిత్రం ఆవేశం భారీ విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో మలయాళ ప్రేక్షకులు ధూమం సినిమాపై భారీ అంచనాలు పెట్టుకుని వెయిట్ చేశారు. కానీ ఆ సినిమా






బాక్సాఫీస్ వద్ద నిరాశ పరిచింది. కానీ తెలుగు మరియు ఇతర భాషల ప్రేక్షకులు మాత్రం ధూమ సినిమాను ఓటీటీ లో చూసేందుకు ఆసక్తిగా ఉన్నారు. లెక్క ఎంతవరకు వెళ్లిందంటే.. ముఖ్యంగా తెలుగు ప్రేక్షకులు ఫహద్ ఫాసిల్ పై ఉన్న అభిమానంతో ధూమ ను ఓటీటీ స్ట్రీమింగ్ చేయాలని భావించారు. కానీ ఆ సినిమాను యాపిల్ టివిం మరియు బుక్ మై షోల్లో మాత్రమే అందుబాటులో ఉంచారు. పైగా తెలుగు వర్షన్ ను ఆయా ఓటీటీ ల్లో చూసేందుకు ప్రేక్షకులు ఆసక్తి కనబరచలేదు. ఎందుకంటే వాటికి సబ్‌స్క్రిప్షన్ తీసుకున్న వారు చాలా తక్కువ మంది ఉంటారు. తెలుగు ప్రేక్షకుల్లో ఉన్న ఆసక్తి నేపథ్యంలో 'ఆహా' ఓటీటీ లో స్ట్రీమింగ్ కు మేకర్స్ సిద్ధం అయ్యారు. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం ధూమ సినిమాను జులై 11న ఆహా ఓటీటీ లో స్ట్రీమింగ్ చేయడం ఖాయం. ప్రేక్షకులకు ఇది కచ్చితంగా పెద్ద గుడ్ న్యూస్ గా చెప్పుకోవచ్చు. అపర్ణ బాల మురళి, రోషన్ మాథ్యూ, అచ్యుత్ కుమార్, వినీత్ లు నటించిన ఈ క్రేజీ ప్రాజెక్ట్ ను తెలుగు లో స్ట్రీమింగ్ చేసేందుకు ఆహా ఓటీటీ సిద్ధం అవ్వడం కచ్చితంగా మంచి వార్త అనే అభిప్రాయం ను సినీ వర్గాల వారు మరియు ప్రేక్షకులు వ్యక్తం చేస్తున్నారు.

## నేరుగా ఓటీటీలో సైకలాజిక్ థ్రిల్లర్

నేరుగా ఓటీటీలో సైకలాజిక్ థ్రిల్లర్ సిద్ధమైంది. కరోనా సమయంలో సినిమాలు నేరుగా ఓటీటీలో స్ట్రీమింగ్ అయ్యి ప్రేక్షకులను ఆకట్టుకున్న విషయం తెలిసిందే. అయితే తిరిగి థియేటర్లు ఓపెన్ అయిన తర్వాత. థియేటర్లలో విడుదలైన నెల రోజుల తర్వాత సినిమాలు ఓటీటీలో సందడి చేశాయి. ప్రస్తుతం అడపాదడపా మాత్రమే సినిమాలు నేరుగా ఓటీటీలో విడుదలవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ తెలుగు సినిమా నేరుగా ఓటీటీలో విడుదలయ్యేందుకు సిద్ధమవుతోంది. టాలీవుడ్ హీరో సుమంత్ నటించిన అహం రీబూట్ సినిమా నేరుగా ఓటీటీలో విడుదలకానుంది. సైకలాజికల్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కుతోన్న ఈ సినిమాపై భారీగానే అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించి విడుదలైన ట్రైలర్, టీజర్‌లు సినిమాపై ఆసక్తిని పెంచేసింది. ప్రశాంత్ సాగర్ అట్లూరి ఈ సినిమాకు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. రఘువీర్ గోరిపర్తి, సృజన్ యరబోలు సంయుక్తంగా ఈ సినిమాను నిర్మించారు. నిజానికి ఈ సినిమాను థియేటర్లలో విడుదల చేయాలని భావించారు. అయితే అనివార్య కారణాల కారణంగా ఈ చిత్రాన్ని నేరుగా ఓటీటీలో విడుదల చేస్తున్నారు. తెలుగు ఓటీటీ స్ట్రీమింగ్ సంస్థ ఆహా వేదికగా ఈ సినిమాను విడుదల చేయనున్నారు. ఈ నెల 30వ తేదీ నుంచి ఈ సినిమా స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని ఆహా అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమాలో సుమంత్ ఆర్జే నిలయ్ అనే క్యారెక్టర్‌లో కనిపించబోతున్నాడు. సిటీలో వరుసగా అమ్మాయిలు కిడ్నాప్‌లకు గురవుతుంటారు. వారిని ఆర్జే నిలయ్ ఎలా కాపాడాడు? ఈ కిడ్నాప్‌ల వెనుక ఎవరున్నారు అనే కాన్సెప్ట్‌తో ఈ మూవీ తెరకెక్కుతోంది. ఇదిలా ఉంటే ఈ సినిమా షూటింగ్ 2021లో ప్రారంభమై 2022లో పూర్తయింది. అయితే అప్పటి నుంచి ఈ సినిమా విడుదల వాయిదా పడుతూనే వచ్చింది. అయితే తాజాగా చిత్రాన్ని నేరుగా ఓటీటీలో విడుదల చేయాలని మేకర్స్ నిర్ణయం తీసుకున్నారు. మరి యూనిక్ కాన్సెప్ట్‌తో తెరకెక్కిన ఈ సినిమా ప్రేక్షకులను ఏమేర ఆకట్టుకుంటుందో చూడాలి.





## యూఎస్ ప్రేక్షకులకు 'కల్కి' స్పెషల్ వర్షన్

ప్రభాస్ స్టార్ డమ్ ను మరింత పెంచిన కల్కి సినిమా వసూళ్ల విషయంలో సరికొత్త రికార్డులను నమోదు చేస్తూ వెళ్తుంది. వారం రోజులు పూర్తి చేసుకున్న ఈ సినిమా వసూళ్ల విషయంలో మాత్రం జోరు కంటిన్యూ చేస్తుంది. ఈ శని మరియు ఆదివారాల్లో కల్కి సాధించబోతున్న వసూళ్లపై అందరి దృష్టి ఉంది. ఇప్పట్లో ఓటీటీ స్ట్రీమింగ్ చేసేది లేదు అంటూ మేకర్స్ ప్రకటించడంతో ప్రేక్షకులు అంతా కూడా థియేటర్ల బాట పడుతున్నారు. ఈ భారీ బడ్జెట్ సినిమా నిడివి మూడు గంటలు అనే విషయం తెల్సిందే. అయితే



మొదటి పార్ట్ లో కొన్ని సన్నివేశాలు సాగతీసినట్లుగా, కాస్త బోరింగ్ గా ఉన్నాయి అంటూ రివ్యూవర్స్ మరియు ప్రేక్షకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. పోలీసులు ఏమన్నారంటే.. ఆ కారణంతోనే యూఎస్ లో ఎడిట్ చేసిన వర్షన్ ను స్క్రీనింగ్ చేస్తున్నారు. దాదాపుగా 15 నిమిషాలు కట్ చేసి 2 గంటల 45 నిమిషాలు మాత్రమే అక్కడ స్క్రీనింగ్ చేస్తున్నారు. యూఎస్ లో సినిమా టికెట్ బుక్ చేసుకునేందుకు ఆన్ లైన్ పోర్టల్ ఓపెన్ చేసిన సమయంలో సినిమా నిడివి 2 గంటల 45 నిమిషాలు మాత్రమే అని చూపిస్తుంది. సాధారణంగా ఓవర్సీస్ లో సినిమాల నిడివి రెండున్నర గంటలు లేదా కాస్త అటు ఇటుగా ఉండాలి. కానీ కల్కి మూడు గంటలు ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నారేమో అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా యూఎస్ ప్రేక్షకులు కల్కి స్పెషల్ ఎడిట్ చేసిన వర్షన్ ను ఎంజాయ్ చేస్తున్నారు. ఇండియాలో ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో కూడా ఆ ఎడిట్ చేసిన వర్షన్ ను స్క్రీనింగ్ చేస్తే బాగుంటుంది కదా అనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ప్రభాస్ ఫ్యాన్స్ మాత్రం ఒక్క సెకను కూడా తొలగించవద్దు అంటూ కోరుకుంటున్నారు. రెండో వారం పూర్తి అయిన తర్వాత ఏమైనా మార్పు లు ఇక్కడ ఉంటాయో చూడాలి.

# బిగ్?బాస్?సీజన్? 8పై కీలక అప్?డేట్?

బిగ్ బాస్ సీజన్ 8 కంటెస్టెంట్స్‌పై కీలక అప్‌డేట్ చక్కర్లు కొడుతుంది. హౌస్‌లోకి ఎవరూ ఊహించనోళ్లు వస్తున్నట్లు సోషల్? మీడియాలో వైరల్?గా మారింది. బిగ్ బాస్ 8వ సీజన్‌లో కంటెస్టెంట్స్‌గా పాపులర్ యాంకర్స్, సీరియల్ నటీనటులు, సోషల్ మీడియా స్టార్స్‌ను ఈసారి హౌస్‌లోకి తీసుకొచ్చేందుకు ప్లాన్ చేస్తున్నారు.

ప్రముఖ తెలుగు రియాలిటీ షో బిగ్ బాస్ పాపులారిటీ గురించి స్పెషల్‌గా చెప్పాల్సిన పనిలేదు. ఈ షో స్టార్ట్ కాకముందే ఎన్నో లీకులు, అంచనాలతో జనాలను ఊపేస్తుంది. ఇక షో మొదలయ్యాక టీవీ రేటింగ్‌లు అమాంతం ఒక్కసారిగి పెరిగిపోతుంటాయి. అంటే, ఈ షోకి ఎంత పాపులారిటీ ఉందో ఇట్టే ఊహించుకోవచ్చు. ఈ క్రేజ్‌తో అన్ని భాషల్లోనూ ఈ రియాలిటీ షో దూసుకపోతుంది. తెలుగులోనూ ఎంతో సక్సెస్ అయ్యి, ఇప్పటికే 7 సీజన్లు పూర్తి చేసుకుంది. ఇక తాజాగా బిగ్ బాస్ తెలుగు సీజన్ 8 ఎప్పుడు మొదలువుతుంది, కంటెస్టెంట్స్ ఎవరు అనే దానిపై సోషల్ మీడియాలో వెతుకులాట మొదలైంది. ఈ క్రమంలో తాజాగా ఓ కీలక అప్ డేట్ సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. బిగ్ బాస్ 8వ సీజన్‌లో కంటెస్టెంట్స్‌గా పాపులర్ యాంకర్స్, సీరియల్ నటీనటులు, సోషల్ మీడియా స్టార్స్‌ను ఈసారి హౌస్ లోకి తీసుకొచ్చేందుకు ప్లాన్ చేస్తున్నారు. అయితే, కంటెస్టెంట్స్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. లీక్ కాకుండా జాగ్రత్తలు పాటిస్తున్నారు. అయినప్పటికీ.. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. నెట్టింట్లో మాత్రం మాత్రం లీకవుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో బిగ్ బాస్ సీజన్ 8లోకి వచ్చే వారు ఎవరనేది బయటకు వచ్చింది. ఈ లిస్టులో ఎవరున్నారనే లిస్ట్? బయటకు వచ్చింది.

**20మందితో మొదలు..**

ఆగస్టు 4న లేదా 11వ తేదీల్లో బిగ్ బాస్ సీజన్ తెలుగు 8 మొదలుకానుందని తెలుస్తోంది. 100 రోజుల పాటుసాగే బిగ్ బాస్ తెలుగు షోలోకి.. దాదాపు 20 మంది కంటెస్టెంట్స్‌ని తీసుకురానున్నట్లు తెలు స్తోంది. బర్రెలక్క, సురేఖావాణి, కమెడియన్ కిరాక్ ఆర్పీ, హేమ, యాంకర్ రీతూ చౌదరి, హీరో రాజ్ తరుణ్, కుమారీ ఆంటీ పేర్లు తెగ వినిపిస్తున్నాయి. అంతేకాకుండా తాజగా ఓటీటీలో సంచలనంగా మారిన పరువు హత్య అందర్నీ ఆకట్టుకుంటుంది. ఈ క్రైమ్ థ్రిల్లర్‌లో కీలక పాత్ర పోషించిన అమృతా ప్రణయ్ పేరు కూడా వినిపిస్తోంది. ఈమెను కూడా బిగ్ బాస్ షోకి తీసుకొస్తున్నట్లు చెబుతున్నారు. అయితే, కంటెస్టెంట్స్ ఎవరేనేది తెలియాలంటే మాత్రం షో మొదలు కావాల్సిందే.




# ఉపాసన ఆస్తుల విలువ అన్ని కోట్లా..!

ఉపాసన కామినేని భారతదేశంలోని అపోలో హాస్పిటల్స్ కుటుంబం నుండి మూడవ తరం వ్యాపారవేత్తగా వచ్చారు.అపోలో ను తన తాత ప్రతాప్ రెడ్డి ప్రారంభించారు.ప్రస్తుతం అపోలో హాస్పిటల్స్ గ్రూప్ వైస్ చైర్మన్‌గా ఉపాసన ఉన్నారు. ఫోర్బ్స్ ప్రకారం ఆమె నికర విలువ రూ.2వేల5 వందల కోట్లు. ఉపాసన ఆల్-ఇన్-వన్ వెల్‌నెస్ ప్లాట్‌ఫారమ్ URLifeకి అధిపతిగా కూడా ఉన్నారు. ఉపాసన 2012లో నటుడు చిరంజీవి తనయుడు రామ్ చరణ్‌ని వివాహం చేసుకుంది. తెలుగు చిత్ర పరిశ్రమలోని ప్రముఖ నటులలో నటుడు రామ్ చరణ్ ఒకరు.

రామ్‌చరణ్,-ఉపాసన జంట భారతదేశంలోని అత్యంత ధనిక జంటలలో ఒకరిగా ఉన్నారు. వారి ఆస్తుల విలువ రూ. 2500 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. రామ్ చరణ్ ఆస్తి రూ.1,370 కోట్లు, ఉపాసన ఆస్తుల విలువ రూ. 1,130 కోట్లు అని కూడా చెప్పారు. వీరికి క్లీం కారా అనే కుమార్తె ఉంది. రామ్‌చరణ్ భార్య ఉపాసన, వ్యాపారవేత్త ప్రతాప్ సి. రెడ్డి మనవరాలు. ఉపాసన లండన్‌లోని రీజెంట్ విశ్వవిద్యాలయం నుండి ఇంటర్నేషనల్ బిజినెస్ మార్కెటింగ్ అండ్ మేనేజ్‌మెంట్ కలిగి ఉన్నారు.

ఆమె హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో చదువుకున్నారు. అక్కడే ఆమె వ్యాపార నైపుణ్యాలను నేర్చుకున్నారు. ఉపాసన ఫ్యామిలీ హెల్త్ ప్లాన్ ఇన్సూరెన్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ కూడా. ఆమె తండ్రి అనిల్ కామినేని KEఅనే కంపెనీని నడుపుతున్నారు. అదే విధంగా ఉపాసన తల్లి శోభన అపోలో హాస్పిటల్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్. అంతేకాదు అపోలో హాస్పిటల్స్ వైస్ ప్రెసిడెంట్ గా ఉన్నత పదవిలో ఉన్న ఉపాసన 'బి పాజిటివ్' అనే మ్యాగజైన్ కు ఎడిటర్ ఇన్ చీఫ్ గా కూడా పనిచేస్తున్నారు. ఉపాసన ఇన్‌స్టాగ్రామ్‌లో 11.5 మిలియన్ల మంది ఫాలోవర్లు ఉన్నారు. ఉపాసనకు పర్యావరణంపై మక్కువ ఎక్కువ. ముఖ్యంగా, ఉపాసన జైడస్ గ్రూప్‌తో సహా బహుళ-బిలియన్ డాలర్ల కంపెనీల సమూహంలో కూడా పనిచేస్తోంది.





# అక్కడ కనిపిస్తే చాలు చంపుతున్నారు
# ఆ రూమర్స్‌పై స్పందించిన సోనాక్షి!

ప్రెగ్నెంట్ రూమర్స్ పై బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా స్పందించింది. పెళ్లి తర్వాత వచ్చిన ఒకే ఒక్క మార్పు ఏమిటంటే.. ఇకపై మేము హాస్పిటల్‌కు వెళ్లాలనుకోవడం లేదు. ఎందుకంటే మా నాన్న కోసం హాస్పిటల్ వెళ్లినా జనాలంతా నా గర్భం గురించే చర్చిస్తున్నారంటూ కొట్టిపారేసింది.

బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా ప్రెగ్నెన్సీ రూమర్స్ పై స్పందించింది. ఇటీవలే మ్యారేజ్ చేసుకున్న ఆమె.. కొన్ని రోజుల వ్యవధిలోనే గర్భం దాల్చిందంటూ సోషల్ మీడియాలో ఫ్యాన్స్ రచ్చ చేస్తున్నారు. దీంతో రీసెంట్ గా ఓ మూవీ ప్రమోషన్స్ లో పాల్గొన్న నటి.. పెళ్లి తర్వాత తన లైఫ్ లో వచ్చిన మార్పుల గురించి ఆసక్తికర విషయాలు షేర్ చేసుకుంది.

'పెళ్లికి ముందు లాగే ఇప్పుడు కూడా సంతోషంగా ఉన్నా. లైఫ్ ఇంతకంటే అందంగా, గొప్పగా ఉండదేమో అనిపిస్తోంది. ప్రతి క్షణాన్ని ఆస్వాదిస్తున్నా. మళ్లీ నా సినిమా షూటింగ్ లో పాల్గొనడం సంతోషంగా ఉంది. పెళ్లి తర్వాత వచ్చిన ఒకే ఒక్క మార్పు ఏమిటంటే.. ఇకపై మేము హాస్పిటల్‌కు వెళ్లాలనుకోవడం లేదు. ఎందుకంటే మేము అక్కడ కనిపిస్తే చాలు ప్రెగ్నెంట్ అంటూ జనాలు హంగామా చేస్తున్నారు. అందరూ అదే ఆలోచిస్తున్నారు' అంటూ చెప్పుకొచ్చింది. అసలేం జరిగిదంటే.. సోనాక్షి తండ్రి శత్రుఘ్న సిన్హా ఇటీవల ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నారు. దీంతో ఆయన కోసం సోనాక్షి అక్కడకు వెళ్లడంతో రూమర్స్ మొదలయ్యాయి.



# 'తిరగబడరసామీ' లాంటి మంచి ఎంటర్‌టైనర్ తో తెలుగులో పరిచయం కావడం ఆనందంగా వుంది: మాళ్వి మల్హోత్రా

ఈ వారం సూర్యచిత్ర కథానాయిక



**యంగ్ అండ్ ప్రామెసింగ్ హీరో రాజ్ తరుణ్ హీరోగా, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ ఎ ఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వంలో రూపొందుతున్న హోల్సమ్ ఎంటర్‌టైనర్ 'తిరగబడర సామీ'. మాళ్వి మల్హోత్రా కథానాయికగా నటిస్తోంది. సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా బ్యానర్ పై మల్కాపురం శివకుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే టీజర్ ట్రైలర్ పాటలకు రెస్పాన్స్ వచ్చింది. త్వరలోనే సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ మాళ్వి మల్హోత్రా విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.**

**ముందుగా మీ గురించి చెప్పండి?**

మాది హిమాచల్ ప్రదేశ్. చదువుకోవడానికి ముంబై వెళ్లాను. అక్కడే థియేటర్ ఆర్ట్స్‌లో చేరాను. టీవీ ఇండస్ట్రీ నుంచి నా కెరీర్ మొదలైయింది. తర్వాత ఓ హిందీ ఫిల్మ్ చేసే ఛాన్స్ వచ్చింది. అలాగే ఒక మలయాళం, తమిళ్ సినిమా చేశాను. ఇది తెలుగులో నా మొదటి సినిమా.

**ఈ సినిమాలో మీరు బాలకృష్ణగారి అభిమానిగా కనిపిస్తారు కదా.. మీ క్యారెక్టర్ ఎలా వుంటుంది ?**

చాలా ఇంట్రస్టింగ్ క్యారెక్టర్. చాలా ఎనర్జిటిక్ హైపర్ యాక్టివ్ అమ్మాయిగా కనిపిస్తాను. నా క్యారెక్టర్ కారణంగానే కథ అంతా జరుగుతుంది. ఇందులో ఫ్యామిలీ ఎలిమెంట్స్ కూడా వుంటాయి, అలాగే నాకో యాక్షన్ సీక్వెన్స్ కూడా వుంది. అది బాలకృష్ణ గారికి రిలేట్ అయ్యేలా వుంటుంది. బాలకృష్ణ గారు మాట్లాడినప్పుడు ఫిల్టర్ వుండదు. ఆయన మనసులో వున్నది వున్నట్లుగా మాట్లాడేస్తారు. ఇందులో నా క్యారెక్టర్ కూడా అలానే వుంటుంది. నా క్యారెక్టర్ విమన్స్ కి సెల్ఫ్ డిఫెన్స్ ప్రాముఖ్యతని నేర్పించేలా వుంటుంది. తొలి సినిమాలోనే యాక్షన్ సీక్వెన్స్ చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను.

బాలకృష్ణగారి సినిమాలు చూస్తుంటాను. అన్ని ఇండస్ట్రీలలో ఆయనకి హ్యుజ్ ఫ్యాన్ ఫాలోయింగ్ వుంది. ఆయన చాలా సరదా వుంటారు. ఆయన గత చిత్రం భగవంత్ కేసరి ని చాలా ఎంజాయ్ చేశాను.

**డైరెక్టర్ ఎ ఎస్ రవికుమార్ చౌదరి గారి గురించి ?**

రవికుమార్‌గారు చాలా మంచి విజన్ వున్న డైరెక్టర్. తను ఏదైతే చెప్పారో సరిగ్గా అదే ఎగ్జిక్యూట్ చేశారు. ఆయనతో వర్క్ చేయడం గ్రేట్ ఎక్స్ పీరియన్స్.

**'తిరగబడరసామీ' లో మిమ్మల్ని ఎట్రాక్ట్ చేసిన ఎలిమెంట్స్ ఏమిటి?**

ఇందులో చాలా ఎమోషన్స్, యాక్షన్, డ్రామా, రోమాన్స్, ఫన్ ఇలా ఎలిమెంట్స్ వున్నాయి. ముఖ్యంగా రాజ్ తరుణ్ గారికి క్యారెక్టర్ చాలా ఇంట్రస్టింగ్‌గా వుంటుంది. సైలెంట్‌గా మొదలై వైలెంట్‌గా మారే క్యారెక్టర్. ఆడియన్స్ ఎంజాయ్ చేసే అన్నీ ఎలిమెంట్స్ ఇందులో వున్నాయి.

**నిర్మాత మల్కాపురం శివకుమార్ గురించి ?**

శివగారు వెరీ నైస్ పర్సన్. ఫ్యామిలీ పర్సన్ లా వుంటారు. వాళ్ళ అమ్మాయి నేను మంచి ఫ్రెండ్స్ అయిపోయాం. నన్ను తెలుగు సినిమాకి పరిచయం చేసినందుకు ఆయనకి రుణపడి వుంటాను.

**హీరో రాజ్ తరుణ్ గురించి ?**

రాజ్ తరుణ్ చాలా నైస్ పర్సన్. సెట్స్ లో చాలా ఎంటర్ టైనింగ్‌గా వుంటారు. చాలా సపోర్టివ్. ఆయనతో వర్క్ చేయడం నైస్ ఎక్స్ పీరియన్స్.

**జెబి మ్యూజిక్ గురించి ?**

చాలా అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. పాటలకి చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది. నేపథ్య సంగీతం కూడా సీన్స్ ని ఎలివేట్ చేస్తోంది.

**మకరంద్ దేశ్ పాండే గారితో కలిసి పని చేయడం ఎలా అనిపించింది ?**

ఆయన గ్రేట్ యాక్టర్. చాలా వినయంగా వుంటారు. ఆయన నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను.

**తెలుగు సినిమాలు చూస్తుంటారా? ఎవరి సినిమాలో పార్ట్ అవ్వాలని కోరుకుంటారు ?**

చూస్తాను. బొమ్మరిల్లి, ఏం మాయ చేశావా నా ఫేవరేట్ ఫిలిమ్స్. రీసెంట్ గా బేబీ సినిమా చూశాను. రాజమౌళి గారి సినిమాలంటే చాలా ఇష్టం. ఆయన సినిమాలో పార్ట్ కావడం నా కల. అలాగే మణిరత్నం సార్ తో కూడా కలసి పని చేయాలని వుంది.

**టాలీవుడ్ లో మీ ఫేవరేట్ హీరో ?**

అందరు హీరోలు ఇష్టమే. అయితే ఒక థియేటర్ ఆర్టిస్ట్ గా యాక్టర్ కళ్ళలో డెప్త్ గురించి మాట్లాడుకుంటే .. నాని గారి పేరు చెప్తాను. తన కళ్ళతో అద్భుతమైన ఎక్స్ ప్రెషన్స్, ఎమోషన్స్ పలికించే యాక్టర్ తను. తనతో వర్క్ చేయడానికి ఇష్టపడతాను. అలాగే మహేష్ బాబు గారు, అడివి శేష్ గారు అంటే ఇష్టం.

**ఎలాంటి సినిమాలు చేయాలనీ కోరుకుంటారు ?**

అన్ని జోనర్స్ ఇష్టమే. అయితే కథలో ప్రాధాన్యత వున్న పాత్రలు చేయడానికి ఇష్టపడతాను.

**తెలుగులో కొత్త సైన్ చేసిన ప్రాజెక్ట్స్ ?**

కొన్ని ప్రాజెక్ట్స్ వున్నాయి. త్వరలోనే ఫైనల్ అవుతాయి.

**ఆల్ ది బెస్ట్**

థాంక్ యూ



## సినిమా రిలీజ్ కాకుండానే కాంట్రవర్సీ

మాల్వీ మల్హోత్రా పేరు ఇప్పుడు టాలీవుడ్ లో హాట్ టాపిక్ గా మారింది. ఈమె గురించి సోషల్ మీడియాలో తెగ సెర్చ్ చేస్తున్నారు. తిరగబడర సామి సినిమాలో రాజ్ తరుణ్ కి జోడీగా ఈ నార్త్ ఇండియన్ బ్యూటీ టాలీవుడ్ లోకి అడుగుపెడుతోంది. అయితే ఈ మూవీ ఇంకా రిలీజ్ కాకుండా మాల్వీ మల్హోత్రా తెలుగు ఇండస్ట్రీలో సెన్సేషన్‌గా మారిపోయింది. ఈ సినిమా కంటే ముందు మాల్వీ హిందీలో ఒక సినిమా, మలయాళంలో ఒక మూవీ చేసింది. అయితే తెలుగులో రాజ్ తరుణ్ సినిమా ఆమెని ఏకంగా కాంట్రవర్సీలో పడేసింది. రాజ్ తరుణ్ ప్రియురాలు లావణ్య మాల్వీ మల్హోత్రా పైన తీవ్ర ఆరోపణలు చేస్తోంది. రాజ్ తరుణ్ ని నాకు కాకుండా చేయాలని మాల్వీ మల్హోత్రా ప్రయత్నం చేస్తుందని, నన్ను ఆమె అన్నయ్యతో కలిసి బెదిరిస్తుందని లావణ్య ఆరోపిస్తుంది. మా నాన్నకి హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి బాగా క్లోజ్, నిన్ను చంపేసి డెడ్ బాడీ కూడా కనిపించకుండా మాయం చేస్తాం అంటూ వార్నింగ్స్ ఇస్తుందని లావణ్య పోలీసులకి ఫిర్యాదు చేసింది. ఈ బెదిరింపుల నేపథ్యంలోనే ప్రాణ రక్షణ కోసం పోలీసులకి ఫిర్యాదు చేశానని మీడియాతో తెలిపింది. అలాగే నాతో 11 ఏళ్ళు రిలేషన్ లో ఉండి, పెళ్లి చేసుకుంటానని ప్రామిస్ చేసి రాజ్ తరుణ్ మోసం చేసాడని లావణ్య ఆరోపిస్తుంది. వారి బంధువులు కూడా రాజ్ తరుణ్‌ని వదిలేయాలని బెదిరిస్తున్నారని మీడియాకి తెలియజేసింది. అయితే మాల్వీ మల్హోత్రా కూడా ఈ ఆరోపణలపై లీగల్ యాక్షన్ తీసుకోవడానికి సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది. రాజ్ తరుణ్ కెరియర్ పరంగా మళ్ళీ గాడిలో పడే ప్రయత్నం చేస్తున్నాడు. అతను చేసిన తిరగబడర సామి మూవీ రిలీజ్ కి రెడీ అయ్యింది. దీని తర్వాత పురుషోత్తముడు సినిమా కూడా ఈ ఏడాదిలోనే రానున్నట్లు తెలుస్తోంది. అలాగే మరో సినిమా కూడా సెట్స్ పైకి వెళ్లబోతోందంట.

కొన్ని నెలల క్రితం అతని ప్రియురాలు లావణ్య డ్రగ్స్ కేసులో పట్టుబడింది. ఆ సమయంలో అనవసరమైన వివాదాలకి దూరంగా ఉండాలని అనుకున్నాడంట. అందుకే లావణ్యని విడిచిపెట్టి బయటకొచ్చేసాడంట. అయిన కూడా లావణ్య రాజ్ తరుణ్ ని బలవంతంగా రోడ్డు మీదకి లాక్కొని వచ్చింది. ఈ వివాదం రాజ్ తరుణ్ కెరియర్ కి ఎంతో కొంత విఘాతంగా మారే అవకాశం ఉందని విశ్లేషకులు అంటున్నారు. అలాగే హీరోయిన్ మాల్వీ మల్హోత్రా ఇమేజ్ కూడా దెబ్బ తీస్తుందని, టాలీవుడ్ లో అవకాశాలు దూరం అయ్యే ఛాన్స్ ఉందని చెబుతున్నారు. లావణ్య తన ఫిర్యాదు విషయంలో వెనక్కి తగ్గేలా కనిపించడం లేదు. రాజ్ తరుణ్ కూడా ఇంత వరకు వచ్చాక నేను తగ్గను అంటూ లావణ్యపై లీగల్ గా ఫైట్ చేయడానికి రెడీ అయ్యాడు. ఈ ఇష్యూ మరి ఎంత వరకు వెళ్తుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. రాజ్ తరుణ్ అయితే తన వైపు నుంచి లావణ్య చేసిన ఆరోపణల విషయంలో క్లారిటీ ఇచ్చారు. మాల్వీ మల్హోత్రాతో రిలేషన్ లో లేనని చెప్పారు. అలాగే తనకి డ్రగ్స్ అలవాటు లేదని, కానీ లావణ్య బాగా ఎడిక్ట్ అయ్యిందని అన్నారు. పెళ్లి గురించి లావణ్యకి నేనెప్పుడు ప్రామిస్ చేయలేదని క్లారిటీ ఇచ్చాడు.

లావణ్యపై లీగల్ గా ఫైట్ చేయడానికి రెడీ అయ్యాడు. ఈ ఇష్యూ మరి ఎంత వరకు వెళ్తుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. రాజ్ తరుణ్ అయితే తన వైపు నుంచి లావణ్య చేసిన ఆరోపణల విషయంలో క్లారిటీ ఇచ్చారు.

# సోనాక్షి ఆసుపత్రి..



బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా-రైటర్ జహీర్ ఇక్బాల్ ప్రేమించి పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. పెళ్లి చేసుకున్న రెండు రోజులకే ఇద్దరు ఆసుపత్రిలో ప్రత్యక్షమయ్యారు. దీంతో మీడియాలో రకరకాల కథనాలు వైరల్ అయ్యియి. అందులో ముఖ్యంగా సోనాక్షి గర్భం దాల్చిందని ఆ కారణంగానే ఆసుపత్రికి చెకప్ కోసం వెళ్లినట్లు మీడియాలో ప్రచారం సాగింది. అయితే ఇదే సందేహాన్ని ఓ నెటి జనుడు తాజాగా సోనాక్షి ముందుకు తీసుకెళ్లాడు. లెక్క ఎంతవరకు వెళ్లిందంటే.. దీంతో ఆమె రిప్లై ఇచ్చింది. అందుకోసం మేమిప్పుడు ఆసుపత్రికి వెళ్లలేం. వెళ్తే గర్భవతిని చేసేస్తారు? అందుకే ఇప్పట్లో ఆసుపత్రికి వెళ్లే ఉద్దేశం మాకు లేదు. మా పనిలో మేమంతా చాలా బిజీగా ఉన్నాం అని రిప్లై ఇచ్చింది. దీంతో అవన్నీ తప్పుడు కథనాలని మరోసారి క్లారిటీ వస్తోంది. అయితే సోనాక్షి సిన్హా ఆసుపత్రికి వెళ్లడానికి అసలు వేరే ఉందన్నది తర్వాత తెలిసిందే. తండ్రి శత్రుజ్ఞ సిన్హా అస్వస్థతకు గురికావడంతో ఆసుపత్రిలో చేర్చారు. తొలుత రెగ్యులర్ చెకప్ లో భాగం వెళ్లారని ప్రచారం సాగింది. కానీ ఆ తర్వాత అసలు కారణం అది కాదని తేలింది. తండ్రితో పాటు ఆసుపత్రికి వెళ్లినట్లు వెలుగులోకి వచ్చింది. ఆ సంగతి పక్కనబెడితే ప్రస్తుతం కొత్త దంపతులు ఇద్దరు హనీమూన్ లో ఉన్నారు. విదేశాల్లో అందమైన ప్రదేశాలు చుట్టేస్తున్నారు. తిరిగొచ్చిన తర్వాత కొత్త కాపురం మొదలువుతుంది. ఇప్పటికే కుమార్తెకి గిఫ్ట్ గా తండ్రి ఓ ఖరీదైన ప్లాట్ కూడా గిఫ్ట్ గా ఇచ్చినట్లు ప్రచారంలోకి వచ్చింది. అయితే అందులో వాస్తవం తెలియాల్సి ఉంది. అలాగే సోనాక్షి యధావిధిగా మళ్లీ సినిమాల్లో బిజీ అవుతుంది. భర్త ఎలాగూ రైటర్ కాబట్టి అడ్డు చెప్పే అవకాశం లేదు. ఇకపై భార్య కోసం ప్రత్యేకంగా స్టోరీలు రాసే అవకాశం లేకపోలేదు. రైటర్ గా పలు సినిమాలకు పనిచేసిన అనుభవాన్ని రంగరించి సోనాక్షిని నెక్ట్స లెవల్ కి తీసుకెళ్లే ఓ స్టోరీ పడితే పంట పండినట్లే.

# డేటింగ్ గురించి సీరత్



**సీరత్ కపూర్ ఇటీవలే దశాబ్దం కెరీర్ రన్ పూర్తి చేసుకుంది. ఆమె మొదటి చిత్రం రన్ రాజా రన్ 2014లో థియేటర్లలో విడుదలైంది. యాధృచ్ఛికంగా ఈ జూన్‌లో విడుదలైన తన తాజా విడుదల %-%మనమే%-% కోసం ఆమె తన మొదటి సహనటుడితో మళ్లీ స్క్రీన్‌ను షేర్ చేసుకుంది. మొదటి నుండి శర్వానంద్ , నేను నటులుగా ఈ ఇన్‌స్టంట్ కనెక్షన్‌ని కలిగి ఉన్నాము.. ఇది కాలక్రమేణా మెరుగుపడింది! అని సీరత్ వెల్లడించింది. తాజా ఇంటర్వ్యూలో సీరత్ మాట్లాడుతూ.. శర్వానంద్‌తో మళ్లీ పనిచేయడం గురించి నిజాయితీగా ఉంది. అలాగే నటుడు అమన్ ప్రీత్ సింగ్‌తో డేటింగ్ పుకార్ల గురించి ప్రస్తావించింది.**

దశాబ్దం పాటు తను ఇష్టపడే వాటిని చేసానని, మరిన్ని నచ్చే చిత్రాలు చేస్తానని సీరత్ అన్నారు. మనమే లో సీరత్ తాన్యగా నటించింది. రన్ రాజా రన్ సహనటుడు శర్వాతో కలిసి మళ్లీ పని చేసే అవకాశం ఇచ్చినందున వెంటనే ప్రాజెక్ట్‌కి ఓకే చెప్పానని సీరత్ తెలిపింది. శర్వానంద్ అద్భుతమైన నటుడు, అతను చేసే పాత్రలను ఎంచుకోవడానికి ధైర్యం అవసరం. ఎంపికల్లో ఎప్పుడూ ప్రామాణికతను కోల్పోడు అనే వాస్తవం తెలుసుకుని నేను ఎల్లప్పుడూ ప్రేరణ పొందాను. కాబట్టి మనమేలో అతడితో కలిసి పని చేస్తున్నప్పుడు నా కంఫర్ట్ జోన్ అలానే ఉంది. పరస్పర గౌరవం అభిమానం కూడా ఉంది! అని సీరత్ తెలిపింది. ఎదుగుతున్నప్పుడు కూడా విభిన్నమైన పాత్రలను పోషించడం తన కల అని కూడా సీరత్ చెప్పింది. ఇంత సన్నని గీతపై నిలబడే పాత్రలను పోషిస్తున్నప్పుడు నేను బాగా చేస్తాను అని చెప్పిన అభిమానులను నేను కలుసుకున్నాను. అది నాలో ఉత్సాహం పెంచుతుంది. నేను మరింతగా చేయాలనుకుంటున్నాను. అలాంటి పాత్రలు చేయగలగడమే నన్ను ఎప్పుడూ నడిపించింది. సవాళ్లు నన్ను బాగా చేయడానికి ప్రేరేపిస్తాయి. ఇన్నేళ్లుగా మెచ్చుకున్నందుకు నేను సంతోషంగా ఉన్నాను. నన్ను కనుగొన్న వారికి నా ఓటీటీ పనికి ధన్యవాదాలు. 'కల్కి' స్పెషల్ వర్షన్ నా దృష్టి నా కుటుంబం చేసే పని.. ఇటీవల నటుడు అమన్ ప్రీత్ సింగ్ ని సీరత్ కౌగిలించుకున్న ఫోటోలు ఆన్‌లైన్‌లో కనిపించిన తర్వాత సీరత్ అతడితో డేటింగ్ లో ఉందని పుకార్లు వచ్చాయి. ఆవో నా (ఆమె పాడినది) పాట వారి మధ్య కెమిస్ట్రీ చాలా బావుందని నిరూపించింది. ఇది పుకార్లను మరింతగా పెంచింది. ఇదే విషయమై ప్రశ్నించగా.. ఇలా చెప్పింది, %--%సరే, నేను నిస్సందేహంగా అతడి హృదయాన్ని నా స్లీవ్‌పై ధరించే వ్యక్తిని. ప్రజలు ఆసక్తిగా ఉన్నారని నేను అర్థం చేసుకున్నాను. దాని విషయంలో నేను వారిని తప్పుపట్టను. అయితే నేను ఒకరిలో నాపై ప్రేమను కనుగొన్నప్పుడు నేను దానిని దాచను. కానీ ప్రస్తుతానికి, నా దృష్టి నా కుటుంబం చేసే పనిపైనే ఉంది%--% అని తెలిపింఇ.పుష్ప స్టార్ ఓటీటీ అప్‌డేట్ సీరత్‌కి వివిధ జోనర్‌లలో పని చేసే అవకాశం వస్తోంది. నేను థ్రిల్లర్ కోసం షూటింగ్ చేస్తున్నాను.. సైన్స్ ఫిక్షన్ చేస్తున్నాను.నేను కూడా భారీగా డ్యాన్స్ లు చేస్తున్నాను. నేను కొత్త అవతార్‌లో కనిపించడానికి సిద్ధమవుతున్నాను.. అని సీరత్ తదుపరి అవకాశాల గురించి వెల్లడించింది. నేను ఇటీవల మనమేలో మొదటిసారిగా తెలుగులో నా కోసం నేనే డబ్బింగ్ చెప్పాను. నా డైలాగ్స్‌కి సొంతంగా డబ్బింగ్ చెప్పుకోవడం ఎప్పటి నుంచో ఉన్న కల. ఇంకా ఎక్కువ చేయడానికి నేను ఎదురుచూస్తున్నాను.. అని కూడా తెలిపింది.

# ‘కల్కి 2898 ఎడి’ కి ఇంత గ్రేట్ సక్సెస్ ఇచ్చిన ఆడియన్స్ అందరికీ థాంక్స్.ఇది హోల్ ఇండస్ట్రీ సక్సెస్: విజనరీ డైరెక్టర్ నాగ్ అశ్విన్

**విజనరీ ఫిల్మ్ మేకర్ నాగ్ అశ్విన్ డైరెక్ట్ చేసిన సైన్స్ ఫిక్షన్ ఎపిక్ మాగ్నం ఓపస్ ‘కల్కి 2898 ఎడి’. ఈ విజువల్ వండర్ లో ఇండియన్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్స్ అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, ప్రభాస్, దీపికా పదుకొణె లీడ్ రోల్స్ లో నటించారు. వైజయంతీ మూవీస్ బ్యానర్ పై ప్రముఖ నిర్మాత సి. అశ్వనీదత్ ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. మైథాలజీ -ఇన్స్ ప్పైర్డ్ సైన్స్ ఫిక్షన్ విజువల్ వండర్ ‘కల్కి 2898 ఎడి’ జూన్ 27న గ్రాండ్ గా విడుదలై ప్రపంచ వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రేక్షులని మహా అద్భుతంగా అలరించి, ఎపిక్ బ్లాక్ బస్టర్ సక్సెస్ ని అందుకొని, రికార్డ్ బ్రేకింగ్ కలెక్షన్స్ తో హౌస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ నేపధ్యంలో డైరెక్టర్ నాగ్ అశ్విన్ శంకరపల్లిలోని కల్కి సెట్స్ లో గ్రాండ్ గా జరిగిన మీడియా ఇంటరాక్షన్ లో ‘కల్కి 2898 ఎడి’ విశేషాలని పంచుకున్నారు.**



మీడియా ఇంటరాక్షన్ లో డైరెక్టర్ నాగ్ అశ్విన్ మాట్లాడుతూ...అందరూ మూవీ చూస్తునందుకు ఎంకరేజ్ చేస్తున్నందుకు, ఇంత గొప్ప సక్సెస్ ని ఇచ్చినందుకు మా టీం, వైజయంతీ మూవీస్ తరపున థాంక్స్. ఇది హోల్ ఇండస్ట్రీ సక్సెస్ గా భావిస్తున్నాను. ఎన్నో ప్రొడక్షన్స్, యాక్టర్స్, రైటర్స్, అప్ కమింగ్ డైరెక్టర్స్ కి ఒక డోర్ ఓపెన్ అయ్యింది. ఇలాంటి సైన్స్ ఫిక్షన్ కథలు రాసుకునే వారికి కల్కి రిఫరెన్స్ పాయింట్ లా వుంటుంది. సినిమా విడుదలైనప్పటి నుంచి ఎంతోమంది అభినందనలు తెలుపుతున్నారు. కల్కి ఒక మంచి సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చిందని చెబుతున్నారు. థియేటర్స్ లోకి వెళ్లి సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ని పొందడం సినిమా ముఖ్య ఉద్దేశం. అలాంటి సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చే సినిమా అందించినందుకు ఆనందంగా వుంది. అందరికీ థాంక్ యూ’ అన్నారు. అనంతరం సెషన్ లో మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలు సమాధానం ఇచ్చారు. **నాగ్ అశ్విన్ గారు.. ఎపిక్ బ్లాక్ బస్టర్ సక్సెస్ ఇండియన్ సినిమాకి ఇచ్చినందుకు ముందుగా కంగ్రాట్స్**

థాంక్ యూ సో మచ్



**భారతం, భాగవతంలోని ఇన్సిడెంట్స్ లో కల్కి లో అడాప్ట్ చేయాలనే ఆలోచన ఎలా వచ్చింది?**

తెలుగు సినిమా అంటే మనకి గుర్తుకొచ్చేది మాయాబజార్. మాయాబజార్ మహాబారతనికి ఒక అడాప్టేషన్. ఆ పర్టిక్యులర్ ఇన్సిడెంట్స్ మహాభారతంలో ఎక్కడా లేదు. అదొక క్రియేటివ్ ఫిక్షన్. అక్కడి నుంచే ఇన్స్పిరేషన్ వచ్చింది.

**ఇందులో శంభల ప్రజల టార్గెట్ ఏమిటి ?**

కాంప్లెక్స్, వరల్డ్ లో ఒక బ్యాలెన్స్ తీసేసింది, శంభల టార్గెట్ మళ్ళీ వరల్డ్ లో ఒక బ్యాలెన్స్ తీసుకురావడం.

**రెండు పార్ట్స్ గా చేయాలనే ఆలోచన ఎప్పుడు వచ్చింది ? పార్ట్ 2 కోసం ఎంత టైం వెయిట్ చేయాలి ?**

ముందుగా ఒక్క సినిమాగానే ఈ కథను తెరకెక్కించాలనుకున్నా. కొన్ని షెడ్యూల్స్ షూటింగ్ పూర్తయిన తర్వాత ఇంత పెద్ద స్టోరీని ఒక్క భాగంలో చెప్పడం ఛాలెంజ్ అనిపించింది. అప్పుడే పార్ట్‌లుగా చూపించాలని నిర్ణయించుకున్నా. పార్ట్ 2కి సంబంధించిన 20 రోజులు షూట్ చేశాం. ఇంకా చాలా చేయాలి, చాలా యాక్షన్, బ్యాక్ స్టోరీస్, న్యూ వరల్డ్స్ ఇలా చూడటానికి చాలా వున్నాయి. అవన్నీ ఇప్పుడు క్రియేట్ చేయాలి.

**మూడో సినిమాకే ఇంత పెద్ద హెవీ సబ్జెక్ట్ తీసుకోవడం రిస్క్ అనిపించలేదా? అమితాబ్, కమల్, ప్రభాస్ లాంటి బిగ్గెస్ట్ స్టార్ తీసుకోవడం గురించి ?**

మా ప్రొడుసర్స్ రిస్క్ తీసుకున్నారు. నేను ఇంత ఖర్చు చేయాలంటే.. దానికంటే ఎక్కువ ఖర్చు పెడతారు.

కథ, పాత్రలకు న్యాయం చేయలనే ఉద్దేశంతోనే అమి తాబ్, కమల్, ప్రభాస్, దీపిక లాంటి పెద్ద యాక్టర్స్ ని తీసుకోవడం జరిగింది.

**పార్ట్ 1 లో ప్రభాస్ గారి స్క్రీన్ టైం తక్కువుందనే అభిప్రాయాలు వచ్చాయి.. పార్ట్ 2 లో ఎలా వుండబోతుంది ?**

కల్కి మ్యాసీవ్ సబ్జెక్ట్, వరల్డ్ బిల్డింగ్, చాలా క్యారెక్టర్స్ వుంటాయి. ఇవన్నీ చూపించాలి. ఇప్పుడు వరల్డ్ బిల్డింగ్ అయిపోయింది. ఆడియన్స్ కి ఆ వరల్డ్ పరిచయమైయింది. ఎవరి పాత్రలు, పవర్స్, మోటివ్స్ ఏమిటో తెలిసింది. ఇకపై ఇంకా ఫన్ గా వుంటుంది.

**ప్రభాస్ గారిని ని క్లైమాక్స్ లో కర్ణుడిగా రివిల్ చేశారు. పార్ట్ 2 నెగిటివ్ గా చూపిస్తారా లేదా పాజిటివ్ గానా ?**

కర్ణుడి పాత్ర పాజిటివ్ గానే వుంటుంది. ఇండియాలో ఎక్కడ చూసిన ఆ క్యారెక్టర్ ని లవ్ చేస్తారు. ఆయన కథకి క్యారెక్టర్ కి జస్టిస్ చేయాలనే వుంటుంది. కల్కిని రెండో సారి చూస్తున్నప్పుడు కర్ణుడికి సంబధించిన చాలా విషయాలు కొత్తగా కనిపిస్తాయి. సెకండ్ టైం చూసినప్పుడు డిఫరెంట్ ఫిల్మ్ అనిపిస్తుంది. సెకండ్ టైం వర్త్ వాచ్ మూవీ ఇది.

**కల్కి పిల్లల్ని ఎక్కువగా ఆకట్టుకునేలా రూపొందించారనే భావన కలుగుతుంది ?**

పిల్లలు మహాభారతం, మన ఒరిజినల్ హీరోస్ కి సంబధించిన విషయాలు తెలుసుకుంటారనే ఒక ఉద్దేశం అయితే వుంది. మనకి అద్భుతమైన స్టోరీలు వున్నాయి. అందుకే సినిమాని మరీ డార్క్ కాకుండా లైట్ హార్టెడ్ గా తీయడం జరిగింది.

**ఈ సినిమాలో ప్రయాణంలో మీకు ఛాలెంజ్ గా అనిపించిన అంశం ఏమిటి ?**

ఒక సినిమాని నాలుగున్నరేళ్ళు దాక పట్టుకొని ఉండాలంటే జడ్జ్మెంట్ వుండాలి, 2019లో రాసిన సీన్ 2024 లో ఎడిట్ చేసుస్తున్నపుడు అదే జడ్జ్మెంట్ పెట్టుకోవడం కష్టమైన విషయం. దీనికి డిఫరెంట్ స్కిల్ సెట్ కావాలి. ఈ సినిమా విషయంలో ఇది కష్టమనిపించింది.

**భవిష్యత్ లో సంపూర్ణంగా మహాభారతాన్ని తీసే ఆలోచన ఉందా ?**

ఇప్పుడు అలాంటి ఐడియా ఎం లేదు.

**ఇందులో చాలా క్యామియోలు వున్నాయి కదా ? అన్ని క్యామియోలు పెట్టడానికి కారణం ?**

క్యామియోలు నాకు ఇష్టమేమో. సడన్ గా మనకి తెలిసి ఒక స్టార్ ని చూసినప్పుడు ఒక ఎక్సయిమెంట్ వస్తుంది.

**ఇందులో ఇటివల కాలంలో వైజయంతి మూవీస్ లో పని చేసిన అందరూ దాదాపుగా కనిపించారు. కానీ నాని,నవీన్ పోలిశెట్టి లేకపోవడానికి కారణం?**

నాని, నవీన్ ఈ పార్ట్ లో కుదరలేదు. డెఫినెట్ గా ఎక్కడ ఛాన్స్ దొరికితే అక్కడ పెట్టేస్తాను(నవ్వుతూ)

**కమల్ హసన్ గారి పాత్రతో శ్రీశ్రీ కవిత్వం చెప్పించారు కదా.. దాని గురించి ?**

ఆ లైన్స్ కరెక్ట్ గా సెట్ అయ్యాయి. యస్కిన్ ఫిలాసఫీ కూడా అదే అనిపించింది. కమల్ హసన్ గురించి చెప్పాల్సిన పని లేదు. నేను సగం చెప్తే ఆయన వందశాతంకు పైగా తీసుకెల్తారు.

**వైజయంతీ మూవీస్ గురించి ?**

వైజయంతీ మూవీస్ 50 ఏళ్ల జర్నీలోనే కాదు.. తెలుగు సినిమా హిస్టరీలోనే ఇది వన్ అఫ్ ది మోస్ట్ ఎక్స్ పెన్సీవ్ ఫిల్మ్. ఈ సినిమా గొప్ప సక్సెస్ సాధించి మా ఇన్వెస్ట్ మెంట్ ఫుల్ గా రావడం అనేది చాలా థాంక్ ఫుల్ గా భావిస్తున్నాను.

**ఈ జర్నీలో ప్రభాస్ గారితో ఎలాంటి బాండేజ్ ఏర్పడింది ?**

ప్రభాస్ గారికి ఈ కథ చెప్పినప్పుడు చాలా ఎక్సయిట్ అయ్యారు. ప్రాజెక్ట్ ని చాలా బిలివ్ చేశారు. మీరు హ్యూజ్, మ్యాసీవ్ మూవీ తీసుకున్నారని బిగినింగ్ నుంచి ఎంకరేజ్ చేశారు.

**సెట్స్ ని తీర్చిదిద్దడానికి ఎంతలా కష్టపడ్డారు ? ఈ వరల్డ్ లో మీకు ఇష్టమైన ప్లేస్ ?**

మా ప్రొడక్షన్ టీం చాలా కష్టపడింది. ఇందులో నాకు ఇష్టమైన ప్లేస్ శంభల స్టెప్స్. అక్కడే కూర్చునే వాడిని. అక్కడ సైన్ రైజ్ సన్ సెట్ చాలా బావుంటుంది.

**మీరు అశ్వినీదత్ గారికి తప్పితే మరొకరికి సినిమా చేయరా ?**

కుదరడం లేదండీ. ఒకొక్క సినిమాకి నాలుగైదేళ్ళు పడుతోంది(నవ్వుతూ)

**రాజమౌళి, ఆర్జీవి గారిని ఎలా ఒప్పించారు ?**

రాజమౌళి, ఆర్జీవి గారు ప్యూర్లీ ఎ ట్రీబ్యుట్. ఇండస్ట్రీని చేంజ్ చేసిన డైరెక్టర్స్. ఆర్జీవి గారు నేను ఎందుకు ? అని అడిగారు. కలియుగంలో మీరు ఉంటారని చెప్పాను (నవ్వుతూ).

**బుజ్జిని బాగా డిజైన్ చేశారు కదా.. పేటెంట్ రైట్స్ తీసుకున్నారా ?**

బుజ్జిని డిజైన్ చేయడానికి ఏకంగా అటోమొబైల్ ఇంజనీరింగే చేశాం. పేటెంట్ రైట్స్ తీసుకున్నాం. టెంపరరీ లైసెన్స్ కూడా ఇచ్చారు.

**కల్కిగా ఏ హీరో రాబోతున్నారు ? ఇందులో మీ ఫేవరేట్ క్యారెక్టర్ ఏమిటి?**

ఇంకా పొట్టలోనే వున్నారు కదా. ఇంకా దానికి సమయం వుంది. నా ఫేవరేట్ కర్ణుడు.

# సినిమాల వరకే హీరోలు... నిజజీవిత జీరోలా?

రాజ్ తరుణ్ తిరగబడర సామి హీరోయిన్ మాల్వీ మల్హోత్రాతో ఎఫైర్ పెట్టుకొని నన్ను దూరం చేసాడని అతని ప్రియురాలు లావణ్య ఆరోపణలు చేస్తోంది. మాల్వీ మల్హోత్రాతో లావణ్య మాట్లాడిన ఆడియో రికార్డ్స్ ని కూడా బయటకొచ్చాయి. వీటి ద్వారా తన వాదన కరెక్ట్ అని లావణ్య గట్టిగానే వాదిస్తోంది. నన్ను పెళ్లి చేసుకుంటానని ప్రామిస్ చేసి రాజ్ తరుణ్ మోసం చేసాడని బలంగా చెబుతోంది. లావణ్యకి కౌంటర్ గా రాజ్ తరుణ్ కూడా ఆమెపై అదే రకమైన ఆరోపణలు చేస్తున్నారు. లావణ్య గతంలో మస్తాన్ అనేవాడితో రిలేషన్ లో ఉందని, నా మీద ఇప్పుడు కేసు పెట్టినట్లే మస్తాన్ పెళ్లి చేసుకుంటానని మోసం చేశాడంటూ గుంటూరులో పోలీసులకి ఫిర్యాదు చేసిందని మీడియాతో తెలిపాడు. ఆ ఫిర్యాదుకి సంబందించిన కాపీలు తన దగ్గర ఉన్నాయని రాజ్ తరుణ్ అంటున్నాడు. అలాగే నాతో రిలేషన్ షిప్ లో ఉన్నప్పుడే మస్తాన్ తో ఆమె కలిసి తిరిగేదని ఆరోపణలు చేశాడు. తాను ఏ పని చేయడం లేదని, డ్రగ్స్ కి బాగా అలవాటు పడిందని రాజ్ తరుణ్ అన్నాడు. డ్రగ్స్ కోసం నన్ను ఇప్పటికప్పుడు డబ్బులు అడిగేదని తెలిపాడు. అయితే కెరియర్ ఆరంభంలో తనకి షెల్టర్ ఇచ్చిందనే కృతజ్ఞతతో సాయం చేస్తూ వచ్చానని అన్నాడు. మొదటి సినిమా రిలీజ్ తర్వాత మేమిద్దరం రిలేషన్ షిప్ లో ఉన్నామని, అది కొంతకాలం మాత్రమేనని తెలిపాడు. ఆమెపైన గతంలో చీటింగ్ కేసులు కూడా నమోదయ్యాయని రాజ్ తరుణ్ చెప్పుకొచ్చాడు. డ్రగ్స్ కేసులో ఆమె జైలుకి వెళ్లిన తర్వాత నా రెప్యుటేషన్ దెబ్బతింటుందని లావణ్య నుంచి దూరంగా వచ్చేశానని రాజ్ తరుణ్ చెప్పాడు. త్వరలో లావణ్యపై అన్ని ఆధారాలతో సహా ఫిర్యాదు చేస్తానని అలాగే మాల్వీ మల్హోత్రా కూడా ఫిర్యాదు చేస్తుందని తెలిపాడు. ఆమెపై కంప్లైంట్ చేసాక మొత్తం అన్ని వివరాలు మీడియాకి తెలియజేస్తానని రాజ్ తరుణ్ క్లారిటీ ఇచ్చాడు. లావణ్యని నేను అన్ని చోట్ల బ్లాక్ చేశానని, దీంతో ఆమె తమ్ముడితో ఫోన్ చేయించి డబ్బులు డిమాండ్ చేసిందని తెలిపాడు. ముంబైని రీ క్రియేట్ అలాగే నా బంధువులు, ఫ్రెండ్స్ అందరికి ఫోన్ చేసి అసభ్యకరంగా మాట్లాడటం, బ్లాక్ మెయిల్ చేయడం చేస్తుందని రాజ్ తరుణ్ ఆరోపించారు. ఇంట్లో వినాయక పూజ చేయడం అనేది నాకు మొదటి నుంచి అలవాటుందని, ప్రతి ఏడాది వినాయకచవితి రోజున పూజలు చేస్తానని చెప్పారు. తనతో రిలేషన్ లో ఉన్నప్పుడు కలిసి పూజ చేసిన మాట వాస్తవమేనని రాజ్ తరుణ్ అన్నాడు. అయితే మాల్వీ మల్హోత్రా నేను రిలేషన్ షిప్ లో ఉన్నామనేది పచ్చి అబద్ధం అని రాజ్ తరుణ్ క్లారిటీ ఇచ్చాడు. వీరిద్దరి గొడవ చూస్తుంటే మరింత తీవ్రతరం అయ్యేలానే కనిపిస్తుంది. ఇంతకీ ఇండస్ట్రీకి సంబంధించిన కొందరి వ్యక్తుల పర్సనల్ లైఫ్‌ను చూస్తుంటే వీరు కేవలం సినిమాల వరకే హీరోలా బయట బిహేవియర్ మాత్రం జీరోలా అన్న అనుమానాలు చాలామందిలో రేకెత్తుతున్నాయి.





## రాజ్ తరుణ్ వర్సెస్ లావణ్య.. మధ్యలో హీరోయిన్.. ప్రేమకథలో ఎన్నో ట్విస్టులు..

రాజ్ తరుణ్ వర్సెస్ లావణ్య..మధ్యలో మాల్వీ మల్హోత్రా. ట్రయాంగిల్ రిలేషన్ షిఫ్ ఎపిసోడ్ ఇప్పుడు సంచలనంగా మారింది. రాజ్ తరుణ్‌పై లావణ్య అనే యువతి నార్సింగ్ పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. రాజ్‌తరుణ్ తను 11 ఏళ్లుగా రిలేషన్‌షిప్‌లో ఉన్నామన్నారు. రాజ్ తరుణ్ వర్సెస్ లావణ్య..మధ్యలో మాల్వీ మల్హోత్రా. ట్రయాంగిల్ రిలేషన్ షిఫ్ ఎపిసోడ్ ఇప్పుడు సంచలనంగా మారింది. రాజ్ తరుణ్‌పై లావణ్య అనే యువతి నార్సింగ్ పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. రాజ్‌తరుణ్ తను 11 ఏళ్లుగా రిలేషన్‌షిప్‌లో ఉన్నామన్నారు. కానీ ..ఇప్పుడు మాల్వీ మల్హోత్ర అనే యువతి మోజులో పడి తనను నిర్లక్ష్యం చేస్తున్నాడని రాజ్‌తరుణ్‌పై కంప్లేంట్ చేసింది. ఈ రిలేషన్ షిప్ వివాదంలో ఎన్నో ట్విస్టులు వెలుగుచూస్తున్నాయి. మాల్వీ మల్హోత్ర అండ్ ఫ్యామిలీ తనను రాజ్ తరుణ్‌కు దూరం చేయాలని చూస్తున్నారని లావణ్య తన కంప్లేంట్‌లో పేర్కొన్నారు. అంతేకాదు మాల్వీ మల్హోత్ర ఆమె బంధువులు తనను బెదిరిస్తున్నారని..తనకు రక్షణ కల్పించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. మాల్వీ మల్హోత్ర %-% రాజ్‌తరుణ్ ఇద్దరూ తిరుగబడరస్వామిలో కలిసి నటించారు. లావణ్య తన కంప్లేంట్‌లో మాల్వీ మల్హోత్రతో పాటు ఆమె కుటుంబసభ్యులపై కూడా ఫిర్యాదు చేశారు. రాజ్ తరుణ్‌కు తాను దూరం కావాలని వాళ్లు బెదిరిస్తున్నారని వాపోయారామె. రాజ్‌తరుణ్ లేకపోతే తాను ఉండలేననీ.. అతనితోనే కలసి బతకాలని కోరుకుంటున్నట్టు కూడా ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇలా లావణ్య కంప్లేంట్ తెరపైకి రాగానే అలా రాజ్ తరుణ్ తన వెర్షన్ విన్పించారు. సహజీవనం నిజమే. కానీ అది ఒన్స్ అపానే టైమ్.



ఇప్పుడు తను మరో వ్యక్తితో రిలేషన్‌లో ఉందని.. డబ్బు కోసం తనను బ్లాక్ మెయిలింగ్ చేస్తుందని ఆరోపించారు. ఈ ట్రయాంగిల్ ప్రేమకథలో సినిమాకు మించిన ట్విస్టులు బయటపడుతున్నాయి.

మాల్వీ మల్హోత్రతో ఎఫైర్ కారణంగానే రాజ్‌తరుణ్ తనను పక్కనబెట్టాడనీ లావణ్య అంటోంది. తిరగబడరా సామీ మూవీ షూటింగ్‌కు ముందు నుంచే వాళ్లిద్దరి మధ్య ఎఫైర్ ఉందని.. ఆమెను కలవడానికి రాజ్ తరుణ్ ముంబై వెళ్లి వచ్చేడాన అంటుంది లావణ్య. అంతేకాదు, హిమాచల్ ప్రదేశ్ %జవీ% తకు ఫ్యామీలీ ఫ్రెండ్ అని తాము తలచుకుంటే ఏమైనా చేయగలమని మాల్వీ మల్హోత్రా, ఆమె సోదరుడు మయాంక్ తనను బెదిరించినట్లు లావణ్య తన ఫిర్యాదులో పేర్కొంది. గతంలో డ్రగ్స్ కేసులో ఆరోపణలు ఎదుర్కోంది లావణ్య. ఈ విషయంలోనే ఇద్దరి మధ్య డిఫరెనెన్స్ వచ్చినట్లు తెలుస్తోంది. లావణ్య ఆరోపణలపై స్పందించిన రాజ్ తరుణ్.. తమ సహజీవనం నిజమే కానీ ఇప్పుడు లావణ్య మరొకరితో రిలేషన్ షిప్‌లో ఉందన్నారు రాజ్ తరుణ్. 2014 నుంచి రెండుమూడేళ్లు లావణ్యతో రిలేషన్‌షిప్‌లో ఉన్నానని, ఆమె వ్యవహారశైలి నచ్చక బయటకు వచ్చేశానని రాజ్‌తరుణ్ వెల్లడించారు. డ్రగ్స్ మానేయమని ఎన్నిసార్లు చెప్పినా లావణ్య వినలేదన్నారు. మస్తాన్ సాయి అనే యువకుడితో లావణ్య సన్నిహితంగా ఉంటోందని ఆరోపించారు. వారిద్దరికీ ఎలా పరిచయం అయిందో తనకు తెలియదన్నారు. తన ఫ్లాట్ లోనే వారిద్దరూ ఉంటున్నారని, తాను లీగల్ గా ప్రొసీడ్ అవుతానని తెలిసి తన కంటే ముందే పోలీసులకు ఆమె ఫిర్యాదు చేసిందన్నారు.

లావణ్యను భరించలేకే ఆమెను వదిలి వెళ్లిపోయినట్టు రాజ్‌తరుణ్ చెప్పారు. తాను ఎక్కడికీ పారిపోలేదని, లీగల్‌గా ప్రొసీడ్ అవుతానని అన్నారు. తానే కావాలంటున్న లావణ్య.. మస్తాన్ సాయితో పెళ్లి చేయాలని గుంటూరులో కేసు ఎందుకు పెట్టిందని ప్రశ్నించారు. ఈ కేసును సంబంధించిన ఎఫ్ఐఆర్ కాపీ కూడా తన దగ్గర ఉందన్నారు. లావణ్యకు తానేమీ చెప్పలనుకోవడం లేదని, లీగల్ ఎడ్వైజర్ ఉన్నప్పుడు మాత్రమే ఆమె మాట్లాడతానని స్పష్టం చేశారు.

## గంట గంటకో మలుపు

గంట గంటకో మలుపు తిరుగుతోంది రాజ్‌తరుణ్ %-% లావణ్యల వ్యవహారం. తనను రాజ్‌తరుణ్ మోసం చేసాడని, అన్నిరకాలుగా వాడుకొని వదిలేసాడని, తన దగ్గర డబ్బులు తీసుకొని, పెళ్లి చేసుకోమని అడిగినందుకు చంపుతానని బెదిరిస్తున్నాడు. మాన్వి మల్హోత్రా అనే హీరోయిన్ తో రాజ్‌తరుణ్‌కు సంబంధం ఉంది. నన్ను అడ్డు తప్పించేందుకు డ్రగ్స్ కేసు తనపై పెట్టించాడని నార్సింగి పోలీస్ స్టేషన్ లో రాజ్‌తరుణ్‌పై కేసు పెట్టింది లావణ్య అనే యువతి.

ఈ వివాదం రేగిన కాసేపటికే హీరో రాజ్ తరుణ్ మీడియా ముందుకు వచ్చి లావణ్య వ్యాఖ్యలను ఖండించాడు. లావణ్య డ్రగ్స్ కు బానిసై ఇదంతా చేస్తుందని తనకు ఆమెతో ఎటువంటి సంబంధం లేదన్నాడు. నిజాలు త్వరలోనే బయటకు వస్తాయని లావణ్యతో న్యాయనిపుణుల సమక్షంలోనే మాట్లాడతానని తెలిపాడు. ఆమె బెదిరింపులకు భయపడను ఆమె బ్లక్ మెయిల్ వ్యవహారాలను ఆధారాలతో సహా పోలీసులకు సమర్పించి కేసు పెడతానని అన్నాడు రాజ్ తరుణ్.


కాగా రాజ్ తరుణ్ వ్యాఖ్యలపై మరోసారి లావణ్య స్పందించింది. ఈ సారి కాస్త డోస్ పెంచి మరింత సంచనల ఆరోపణలు చేసింది. లావణ్య మాట్లాడుతూ రాజ్‌తరుణ్ చేతిలో చాల మంది హీరోయిన్లు బలయ్యారు, అతనొక ఉమనైజర్, అతని చిత్రాల్లో కథానాయికలుగా నటించిన ప్రతీ అమ్మాయిని సెక్సువల్ వేధిస్తాడు. తన కోరిక తీర్చమని బలవతం చేస్తాడు. రాజ్‌తరుణ్‌తో అనుభవించు రాజ చిత్రంలో నటించిన అరియాన గ్లోరితో అతనికి సంబంధం ఉంది, అలాగే పవర్ ప్లే చిత్ర నాయికి హేమల్ ఇంగిల్, లవర్ సినిమాలోని హీరోయిన్ రిద్ధి కుమార్ తోను రాజ్‌తరుణ్‌కు ఇల్లీగల్ సంబంధాలు ఉన్నటు లావణ్య తెలిపింది.




















ఫొటోలుః హర్షవర్ధన్

www.suryaa.com cinema@suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
సూర్య చిత్ర
ENTERTAINMENT UNLIMITED




జీనా జాన్వి